# కర్నూలు | నంద్యాల
# వార్త
15 ఏప్రిల్, 2025 మంగళవారం పేజీలు 4


## డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు ఘననివాళి - మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



**బనగానపల్లెరూరల్, ఏప్రిల్14, ప్రభాతవార్త:** రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు రా ష్ట్ర రోడ్లు, భవనాలు శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఘననివాళి అర్పించారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని అవుకుమెట్ట వద్ద గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఇందులో భాగంగా ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున దళిత సంఘాల నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితోనే నేడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం దళితుల సంక్షేమం - అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. భారతరత్న, బాబాసాహెబ్ అంబేద్కర్‌కు నివాళులర్పించడమంటే అది మనకు మనం ఇచ్చుకునే గౌరవమన్నారు. జీవితాంతం దళితులు, నిమ్న వర్గాల ప్రజల హక్కులు, అణగారిన కులాల సమానత్వం, సామాజిక న్యాయం కోసం పరితపించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని, అంటరానితనం, అగ్ర కుల దురాహంకారం పై రాజీలేని పోరాటం చేసిన గొప్ప చైతన్య స్ఫూర్తి ఆయనదని ఆయన కొనియాడారు. నాటి బ్రిటిషర్ల పాలనలోని ఆంక్షలుపోయి నేడు మనమంతా స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నామంటే అది డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగ గొప్పతనమేనని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ ఆది నుంచి దళితులకు పెద్దపీట వేస్తునే వచ్చిందని ముఖ్యంగా లోకసభ స్పీకర్‌గా జి.ఎం.సి.బాలయోగి, శాసనసభ స్పీకర్‌గా దళిత మహిళ ప్రతిభభారతికి, నేడు రాష్ట్ర హోంశాఖ మంత్రిగా దళిత మహిళకు అవకాశం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బైర్లూటి చెంచు గూడెంలో ఉరుములు, మెరుపులతో వడగండ్ల వాన

**: ఆకాల వర్షాలతో భయందోళనకు గురవుతున్న గ్రామీణ ప్రజలు**




**ఆత్మకూరు, ఏప్రిల్14, ప్రభాతవార్త:** ఆకాల వర్షాలతో రైతన్నలకు నష్టలు కలిగిస్తూ ఉరుములు, మెరుపులతో గాలివాన భీభత్సవానికి పెద్ద పెద్ద వృక్షాలు నేలకు వరుగుతూ చివరకు వరున దేవుడు చేసిన కన్నెఎర్రకు మహావృక్షాలు నేలకు వరిగి పోతున్నాయి. పర్యావరణం చేతికి వచ్చిన పంటలు కళ్ళముందరనే సర్వనాశనం అవుతున్న నేపధ్యంలో సోమవారం మండల పరిధిలోని బైర్లూటి గిరిజన చెంచు గూడెం ప్రాంతంలో ఉరుములు, మెరుపులతో గాలి భీభత్సవంగా వడగండ్ల వాన కురిసింది. ఆకాల వర్షాలతో భయందోళనకు గురవుతున్న గ్రామీణ ప్రజలు అని చెప్పవచ్చు. వేసవి కాలంలో భారీ వర్షాలతో రైతన్నలకు అడుగడుగున నష్టలే కనపడుతున్నాయి. పండించిన పంటలకు గిట్టుబాటుధర లేక చేసిన అప్పులు తీర్చలేక ఆకాల వర్షాలతో మామిడి తోటులు, వరి, మినుము, మొక్కజోన్న తదితర పంటలు నేలపాలు కావడం అధిక వడ్డీలు చెల్లించకలేక పోతున్న రైతన్నలకు ఆకాల వర్షాలతో ఆత్మహత్యలే శరణ్యం అంటున్నారు.



## అంబేద్కర్ స్ఫూర్తి.. యువతకు ఆదర్శం : మంత్రి టీజీ భరత్

- సమ సమాజ స్థాపనకు అంబేద్కర్ కృషి : కలెక్టర్ రంజిత్ బాషా



**కర్నూలు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహోన్నతుడు అని, వారి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరంలోని స్థానిక పాత బస్టాండ్ లో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సమాజంలో అందరికీ సమాన హక్కులు కల్పించడం లో ముఖ్యపాత్ర వహించాడన్నారు. అందుకొరకే జన్మించి వంద సంవత్సరాలు పూర్తి అయిన బిఆర్ అంబేద్కర్ ను ఇప్పుడు కూడా మనం స్మరించుకుంటు ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించుకుంటున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ ప్రభుత్వం లో రాజ్యాంగం లోని విధివిధానాలను సక్రమంగా అమలు పరుస్తోందని మంత్రి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి అని మంత్రి అన్నారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏఆశయాలతో అయితే రాజ్యాంగ పీఠికను వ్రాశారో అందులో భాగంగా మాలాంటి సామాన్యులు కూడా బడుగు బలహీన వర్గాల కు చెందిన వారం రాజకీయపరంగా చైతన్యవంతులమై చట్ట సభల్లో అడుగుపెట్టి ప్రజల గొంతును అక్కడ వినిపించే అవకాశం కలిగిందన్నారు. ఇదంతా కేవలం బిఆర్ అంబేద్కర్ గారు ఏ ఆశయముతో అయితే రాశారో అందులో భాగమేనని సగర్వంగా చెప్పుకుంటున్నానని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమ సమాజంలో అందరికీ సమాన హక్కులు కావాలని, అంటరానితనాన్ని రూపుమాపాలని, పోరాడిన వ్యక్తి అని అందుకొరకే ఈరోజు సమాజం లో ఈ విధంగా ఉంటున్నామని అన్నారు, నిరుపేద కుటుంబంలో ఉండిన విద్యను అభ్యసించి ఒక రాజకీయ నాయకుడిగా, ఆర్థికవేత్తగా, ఎదిగాడని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జెడి రంగ లక్ష్మి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ కులాల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ ఇస్మాయిల్ సేవలు చిరస్మరణీయం

**– రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్**

**కర్నూలు విద్య, ఏప్రిల్ 14, ప్రభాతవార్తః** పేదల డాక్టర్‌గా ఇస్మాయిల్ ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ అన్నారు. డాక్టర్ ఇస్మాయిల్ ఐదవ వర్థంతి సందర్భంగా ఆయన సమాది వద్ద వెంకటేష్ ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి నుండి సేవా భావంతో డాక్టర్ ఇస్మాయిల్ వైద్యసేవలు అందించారన్నారు. పాతబస్తీలో ఎంతో మంది పేదలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కరోనా వంటి క్లిష్ట సమయంలో కూడ బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించడంలో ముందున్నారని టీజీ తెలిపారు. చివరికి కరోనా మహమ్మారి బారీన పడి డాక్టర్ ఇస్మాయిల్ ప్రాణాలు కోల్పోవడం శోచనీయమన్నారు. తన తల్లిదండ్రుల కోసం మాత్రమే సమాధుల వద్దకు వెళ్లెవాడినని డా.ఇస్మాయిల్‌తో ఉన్నటువంటి అనుబంధం, అయన ప్రజలకు అందించిన సేవలే తనకు నివాళ్ల అర్పించేందుకు రప్పించాయని టీజీ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నౌషాద్ బాషా, కెఎం మున్వర్ బాష, ఎస్ అన్వర్, జహంగీర్, టీజీ వలి తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ అసత్య ప్రచారాలకు అంతేలేకుండా పోతుంది

**తిరుమల గోవుల విషయంలో కూడా రాజకీయమేనా ?**
**: ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**నందికొట్కూరుటౌన్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** ఏపీలో ప్రజలు ఇచ్చిన తీర్పుతో వైసీపీ నాయకులు ఇంకా కోలుకోలేదని, ఏమి చేయాలో తెలియక వారు చేస్తున్న అసత్య ప్రచారాలకు అంతేకుండా పోతుందని, చివరకు తిరుమల తిరుపతి దేవస్థానంలోని గోమాతల మృతిపై రాజకీయం చేసే స్థాయికి వైసీపీ నాయకులు దిగజారారని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. సోమవారం మండలంలోని అల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి తిరుమల తిరుపతిలో 100 గోవులు చనిపోయాయని, వాటికి కనీసం పోస్టుమార్టం కూడా చేయలేదని అరోపించడం భావ్యం కాదన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన గోశాలకు భక్తులు గోవులను దానంగా ఇస్తుంటారన్నారు. అధిక సంఖ్యలో దానంగా వచ్చే గోవులలో కొన్ని అనారోగ్యానికి గురై ఉంటాయన్నారు. అనారోగ్యంతో ఏదైనా గోవులు మృతి చెందితే గోశాల నిర్వాహకులు వారికి ఉన్న అదేశాల మేరకు రికార్డు కూడా నమోదు చేస్తారన్నారు. గడిచిన మూడు నెలల్లో అక్కడ 43 అవులు చనిపోయినట్లు రికార్డులు తెలుపుతుంటే భూమన కరుణాకరరెడ్డి వాస్తవాలు తెలుసుకోకుండా వంద అవులు ఒకేసారి చనిపోయాయంటూ అవాస్తవాలు ప్రచారం చేయడం తగదన్నారు. కూటమి ప్రభుత్వంపై అక్కసు వెల్లగక్కేందుకు వైసీపీ నాయకులకు ఎక్కడా అవకాశం ఇవ్వకుండా సీఎం చంద్రబాబునాయుడు పాలన కొనసాగిస్తుండడంతో ఎక్కడ గతిలేక చివరకు తిరుమల తిరుపతి దేవస్థానంపై వైసీపీ నాయకులు పడ్డారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం గోవులపై అరోపణలు చేసి భక్తుల మనోభావాలతో అడుకోవాలని చూస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. ఇప్పటికే వారిని ప్రజలు చీత్కరించారని, ఇలాంటి అసత్య అరోపణలు చేస్తే ప్రజల దృష్టిలో మరింత దిగజారుతారని, ఇప్పటికైనా వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని జయసూర్య హితవు పలికారు. ఈ సమావేశంలో తెదేపా నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకంటేశ్వర్లు యాదవ్, నాగటూరు మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

## విఏఓ దారుణ హత్య అమానుషం

**–జిల్లా అధ్యక్షులు ఎంవి.నరసింహులు**

**రుద్రవరం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



అల్లూరిసీతారామరాజు జిల్లా అరకులేవి మండలం డప్పుగూడ విఏఓ గడబంటుబీమన్నను అతి కిరాతకంగా హత్య చేయడం అమానుషమని ఎపి వెలుగు విఏఓల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి.నరసింహులు అన్నారు. రుద్రవరంలో ఆయన సోమవారం మాట్లాడుతూ ప్రస్తుతం న్వయంనహాయకనంఘాలకు 2025-2026 సంవత్సరానికి గాను సంఘ సభ్యులకు ఆర్థిక జీవనోపాధి ప్రణాళిక సర్వే చేస్తూ విధుల్లో ఉన్న విఏఓపై అతి కిరాతకంగా దాడిచేసి హత్యచేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండు చేశారు. ఈ విషయం రాష్ట్రహోం మంత్రి అనితమ్మ దృష్టికి తీసుకువెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా యూనియన్ కృషి చేస్తుందన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితులను అరెస్టు చేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండ చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. స్పందించకపోతే నంద్యాల జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## దేశగతిని మార్చిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ : రాష్ట్రమంత్రి ఎన్ఎండి.ఫరూక్




**నంద్యాల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త ప్రతినిధి** దేశగతిని మార్చిన మహోన్నత వ్యక్తి డా.బిఆర్.అంబేద్కర్ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీసంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా బొమ్మలసత్రంలో ఉన్న ఆయన విగ్రహానికి మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టరు రాజకుమారి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో నూతనంగా అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి.ఫరూక్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి హక్కులసాధనకు కృషి చేసిన చిరస్మరణీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగరచనలో కీలకపాత్ర పోషించారని, ఆయన కృషి కారణంగానే ప్రపంచంలో భారతదేశం బలమైన ప్రజాస్వామ్యదేశంగా ఆవిర్భవించిందన్నారు. అంబేద్కర్ అణగారిన వర్గాలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేశారన్నారు. న్యాయవాదిగా, ఆర్థికశాస్త్రవేత్తగా, రాజకీయనేతగా, సంఘ సంస్కర్తగా పేరొందారన్నారు. స్వతంత్రభారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖమంత్రిగా అంబేద్కర్ విధులు నిర్వహించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. అంబేద్కర్ చిన్నతనంలోనే అంటరానితనానికి గురయ్యారన్నారు. ఆనాడే ఆయన అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని నిర్ణయించుకున్నారన్నారు. అంటరాని కులాలు, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలపడితేనే వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వాదించిన మహనీయుడు అంబేద్కర్‌అని మంత్రి తెలిపారు. దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని భావించిన తొలి వ్యక్తి అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ ముందు చూపు వల్లే నేడు అణగారిన వర్గాలు గౌరవప్రదమైన జీవనం సాగిస్తున్నాయన్నారు. 1990లో అప్పటి భారతప్రభుత్వం అంబేద్కర్ చేసిన సేవలను గుర్తిస్తూ అత్యున్నత అవార్డు భారతరత్నను ప్రకటించిన అంశాన్ని గుర్తు చేశారు. అంబేద్కర్ సేవలు, పట్టుదల, పోరాటస్ఫూర్తి నేటి యువతకు ఎంతో ఆదర్శమన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ రచన కారణంగానే భారతదేశం సురక్షితమైన పాలకుల చేతిలో ఉందన్నారు. నిరంకుశ పాలకుల కోరలను ఓటు అనే వజ్రాయుధంతో పీకే శక్తిని ప్రజలకు అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ఇచ్చారన్నారు. అంబేద్కర్ బాటలో నడుస్తున్న సిఎం నారాచంద్ర బాబునాయుడు సంక్షేమఫలాలు అర్హులకు అందాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారన్నారు. ఎస్‌సి,ఎస్‌టి అణగారిన వర్గాల అభ్యున్నతికి పి-4కు శ్రీకారం చుట్టారని మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమీషనర్, ప్రభుత్వ అధికారులు, ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, దళిత సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, తెలుగుదేశంపార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నహోతూరంతా.. గులాభి మయం

- కుడుములాట..తన్నులసేవే మహాభాగ్యం
- వైభవంగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణం





**ఆస్పరి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్నహోతూరు గ్రామంలో కొలిచే వారికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ శివయోగి సిద్దరామేశ్వరస్వామి ఉత్సవాల్లో భాగంగా చిన్నహోతూరు గ్రామంలో సోమవారం పార్వతి పరమేశ్వరుల కళ్యాణం, కుడు ములాట,వీరభద్రస్వామి తన్నుల సేవచ వసం తోత్సవంమహాభాగ్యంగా భావించారు. దేవాలయం ఆవరణంలో భక్తుల జనసందోహం మధ్య పార్వతి పరమేశ్వరుల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కానుకలు సమర్పించారు. అనంతరం పార్వతి పరమేశ్వరుల పెళ్ళి సమయంలో అలిగిన పార్వతీ వర్గీయులను శాంతింప చేయడానికి పరమేశ్వరుని వర్గీయులు కుడుములతో అవమానించారనిగ్రామ పెద్దలు చెబుతున్నారు. దేవాలయం దగ్గర వీరభద్రస్వామి అవతారంలో ఉన్న పూజారి కుమారస్వామి తలపై తట్ట పెట్టుకొని త్రిశూలం చేతిలో పట్టుకొని ఓం నమశ్శివాయ అంటేఉ భక్తులను తంతూ తిరగడం అక్కడ ఆనవాయితీ. ఆయన తన్ను కోసం భక్తులు ఎగబడి ఆయనతో తన్నించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం. అనంతరం వీరభద్రస్వామికి గ్రామస్తులు మిరపకాయల పొగబెట్టి శాంతింప చేస్తారు. వీరభద్రస్వామి ఉగ్రహాస్తుడై గ్రామ పెద్దలు ఇలా తన్నడం ఆచారమన్నారు. అలాగే కళ్యాణం అనంతరం పార్వతి అలిగి వెళ్ళడంతో వీరభద్రస్వామి వర్గీయులు వెళ్ళి వారికి నచ్చచెప్పి తీసుకువస్తారు. పార్వతి వీరభద్రస్వామి వర్గీయులు బుక్కుపిండి సేవా కార్యక్రమం నిర్వహించారు, వీరభద్రస్వామి వేషంలో కుమారస్వామి ఆలయంలో నుండి బయటికి వచ్చి తన్నుల సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో గత కొన్నేళ్ళుగా రంగులాట కోసం అనవాయితీగా ఉన్న ఐదు గుంతలను ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది వసంతోత్సవం రోజు ఆ గుంతల నుండి ఒక్కో గుంత నుండి ఒక బిందె గులాభిరంగు తీసుకొచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వసంతోత్సవాన్ని సిద్దరామేశ్వరస్వామి ఉత్సవ విగ్రమాన్ని పల్లకిలో కూర్చోబెట్టికొని నందికొలు సేవతో మేళాతాళాలతో నందికోలు, పల్లకి సేవతో గ్రామపురవీధుల గుండా చిన్నా పెద్ద తేడా లేకుండా మహిఇళలతో పాటు వసతంతోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సిఐ మస్తాన్‌వలి ఆధ్వర్యంలో గట్టి భంధోబస్తు నిర్వమించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఇటీనామంజునాథ్, సర్పంచ్ హారికృష్ణ, ఎం.పి.టి.సి. మౌనిక, వైసిపి మండల కన్వీనర్ బసవరాజు, మాజీ సర్పంచ్ వరదరాజులు, కొంకా మధు, వీరభద్రగౌడ్, తిమ్మప్పచౌదరి, విక్రమ్‌పీరీ, వీరభద్రస్వామి, శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు,





## అందరికీ సమానత్వం కల్పించిన మహనీయుడు డా.బిఆర్.అంబేద్కర్

**– జిల్లా ఎస్పిఇ అదిరాజ్ సింగ్‌రాణా**



**నంద్యాల, ఏ ప్రిల్ 14, ప్రభాతవార్త ప్రతినిధి** భారతరత్న, భారతరాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా.బిఆర్.అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయం నందు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా ఎస్పి అదిరాజ్‌రాణాసింగ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ డా.బిఆర్.అంబేద్కర్ మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, దేశానికి ఎన్నో సేవలు అందించారన్నారు. రాజ్యాంగపరిషత్ సభ్యుడిగా విశేష శ్రమ వహించి రాజ్యాంగం రచించారన్నారు. సమాజంలో కుల, మత, లింగ విచక్షణ నిర్మూలనకు, మహిళల సాధికారత కొరకు కృషి చేసిన మహనీయుడిని స్మరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బడుగు బలహీనవర్గాలలకు ఆరాధ్యదైవం, దేశంలోని అన్నివర్గాలకు ఆదర్శమూర్తి, ఉన్నతవర్గాల నుంచి వివక్ష ఎదుర్కొంటూ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా లక్ష్యసాధనలో వెనుకడుగు వేయకుండ ఉన్నత చదువులు చదివి, భారతదేశానికి రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన మహనీయుడు డా.బిఆర్.అంబేద్కర్ జయంతిని నిర్వహించుకోవడం దేశపౌరులుగా మనందరి బాధ్యత అన్నారు. సమాజంలో అన్ని వర్గాలకు సమానత్వం ఉండాలని, సమాన వేతనాలు ఉండాలని అందరికీ రాజ్యాంగం ద్వారా హక్కులను కల్పించారన్నారు. మహిళలకు ఎక్కడ సముచితస్థానం ఉంటే అక్కడ అభివృద్ధి ఉంటుందని భావించి రాజ్యాంగంలో మహిళలకు సముచితస్థానం కల్పించిన విజ్ఞానవేత్త అని కొనియాడారు. డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలుతో దేశంలో కుల, మత, లింగ విభేదాలు లేకుండ అందరికీ సమానహక్కులు, సమానవేతనాలు, సమానత్వంను కలి ్పంచిన మహనీయుడు యూనిఫామ్ సర్వీసులో ఉన్న మనమందరం కూడ ఎలాంటి కుల, మత బేధాలు లేకుండ కలిసి ఉండి అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి సమాజానికి, దేశానికి అవసరమైన సేవలు అందించాలని అదిరాజ్‌రాణాసింగ్ తెలిపారు

# కర్నూలు సర్వజన ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యంతో పాటు సౌకర్యాలు కల్పించాలి

**- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగులకు మెరుగైన వైద్యంతో పాటు సౌకర్యాలు కూడ కల్పించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణి ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి ఇతర కమిటీ సభ్యులు అధికారులు పాల్గొన్నారు. ఈసందర ్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రిలో మౌలిక సదుపాయల కల ్పన ఏర్పాటుకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను అదేశించారు. ఆసుపత్రిలో రోగులకు అందించే అన్నిసేవలు కంప్యూటరైజ్డ్‌చేయాలన్నారు. ఇండెంట్స్ ఇంకా మాన్యువల్‌లో ఉంటున్నాయని ఏది అఫ్‌లైన్‌లో ఉండకూడదన్నారు. ప్రతి ఒక్కసేవ అన్‌లైన్‌చేయాలని మంత్రి వైద్యాధికారులను అదేశించారు. ఆసుపత్రిలో చేపడుతున్న పనులు త్వరిగతిన పూర్తిచేయాలన్నారు. లిఫ్టులు, జనరేటర్ల పనులన్ని సీఎంసీ కిందకు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఆసుపత్రిలో 24 గంటలు కరెంటు ఉండేలా కరెంటే పోయిన వెంటనే కరెంట్ వచ్చేవిధంగా ఆటోమెటిక్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు. అసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా మాట్లాడుతూ నర్సి ంగ్ స్టాఫ్, పారామెడికల్ సిబ్బంది ఇతర వైద్యుల పోస్టులను వేగవంతంగా భర్తీచేసేందుకు చర్యలు తీసుకోవాలని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌ను అదేశించారు. సెపె ంబర్‌లోపు వైద్యసేవలు అన్ని అన్‌లైన్ కావాలన్నారు. వంద ఎకరాల్లో ఆసుపత్రి ఉన్నా పార్కింగ్ ఏరా ్టు చేసుకోలేకపోతున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. 5,6 తరగతులుగా విభజించి పార్కింగ్‌ను క్రమబద్ధికరించేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అదేశించారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ ఎంపీ ల్యాండ్స్ నిధులతో ఆసుపత్రికి అంబులెన్స్ ఇస్తానని ఈఐదు సంవత ్సరాలు ఆసుపత్రి అభివృద్ధికి వీలైనంత సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఆసుపత్రిలో పాము కాటుకు, కుక్కకాటుకు మందులు ఎల్లప్పుడు అందుబాటులోఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తనకు ఎక్కువగా ఫోరెన్సి క్ డిపార్టుమెంట్‌కు వెళ్లె అవకాశం ఉంటుందని అక్కడికి వెళ్లినప్పుడు తాము గమనించింది ఏమిటంటే అసలే ఆత్మీయులుచని పోయి బాధలో ఉంటారని కోర్చొవడానికి కూడ సౌకర్యాలు లేని పరిస్థితి ఉందని ఎంపీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సి న నిధులు, సదుపాయాల గురించి ఢిల్లీలో మాట్లాడవలసిన విషయాలు ఉంటే తెలియజేస్తే అక్కడ మంత్రులు, అధికారులతో మాట్లాడి తీసుకువచ్చవిధంగా చర్యలు తీసుకుంటారని ఎంపీ పేర్కొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సేవలు మరువలేనివి...

**- బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు**

**ఆదోనిలీగల్ ఏప్రిల్14, ప్రభాతవార్త;** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ అందరివాడని, ఆయన సేవలు మరువలేనివని ఆదోని బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరాములు, ఉపాధ్యక్షులు వెంకటేశులు, ప్రధాన కార్యదర్శి ఎల్.కె.జీవన్‌సింగ్, జాయింట్ సెక్రటరీ రాజారత్నంలు పేర్కొన్నారు. సోమవారం 134వ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదోని పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి వారు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా.బి.ఆర్. అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని చెప్పారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కుల వల్లే దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తిరగ గలుగుతున్నామన్నారు. ఈ రాజ్యాంగమే లేకపోతే మన బతుకులు మారేవి కాదన్నారు. సింబల్ ఆఫ్ ఈక్వాలిటీ డా.బి.ఆర్.అంబేద్కర్ అని, అందుకే ప్రపంచంలో ఏ ఒక్కరికీ దక్కని గౌరవం అంబేద్కర్ సొంతమని, అందుకే ఆయన అందరివాడు అని చెప్పారు. భారతదేశానికి చేసిన సేవలు గుర్తుగా ఆయనకు ఎన్నో అవార్డులు కూడా లభించాయన్నారు. ఆయన బాటలో ప్రతిఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడకలు

**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** పాములపాడు మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు దళిత సంఘాల ఆద్వర ్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబు, ప్రముఖ వైద్యుడు డాక్టర్ నాగన్న, రిటైర్డు ఏడి ఆశోక్ రత్నం, వానాల త్యాగరాజు, డాక్టర్ సావిత్రి, వివేకానంద విద్యావిహార్ కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్ గోపాల్, ఎంపీపీ సరోజి వర్జినియా, సర్పంచ్ మేకల భాగ్యమ్మ, ఎంపిటిసి రమాదేవి, మాలమహానాడు నాయకులు ఆబ్రహం, అంకన్న, అడ్వకేట్ బతుకులయ్య,టిడిపి నాయకులు గోవిందు, మధు కృష్ణ, నాయకులు దేవభక్తుడు, మురళిమోహన్, మేకల భాస్కర్, రాజన్న, శివలింగం, స్వామిదాసు, సుంకన ్న, జంబులయ్య, ప్రతాప్, రాజశేఖర్, వివిధ గ్రామాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సి న బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఆయన రాజ్యాంగాన్ని సవరణలు చేయకుండా రక్షించుకోవాల్సి న బాధ్యత అందరిపై ఉందన్నారు. అనాడే ఎంతో ముందుచూపుతో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రచించారని ఆయన ఆశయాలకోసం పనిచేయాల్సి న అవసరం ఉందని యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

## సామాజిక చట్టాలను రూపొందించడంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తీరు స్ఫూర్తిదాయకం

**కర్నూలు విద్య, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** దేశంలో అందరికి సమాన హక్కులు, చట్టపరమైన సామాజిక చట్టాలను రూపొందించడంలో డా.బిఆర్ అంబేద్కర్ అనుసరించిన తీరు స్ఫూర్తినిస్తాయని క్లస్టర్ ప్రిన్సిపాల్ అన్నారు. సోమవారం డా.బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ మహమ ్మద్ అల్తాఫ్ అధ్యక్షతన సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా భారతరాజ్యాంగ పితామహుడిగా పిలువబడే డాక్టర్ భీమ్‌రావు అంబేద్కర్ భారత దేశ చరిత్రలో అత్యంత ప్రభావంతమైన వ్యక్తుల్లో ఒకరని స్కూల్ క్లస్టర్ ప్రిన్సిపాల్ అన్వర్ బాష అన్నారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి క్లస్టర్ ప్రిన్సిపాల్ చేతులమీదుగా పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమానత్వం, న్యాయం, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన అవిశ్రాంత పోరాటాన్ని గౌరవిస్తు ప్రతిఏడాది ఆయన పుట్టిన రోజును అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం ఎంతో గౌరవంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఈకిడ్స్ కో ఆర్డినేటర్ అరుణ, ఎడి వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరి, రాధలు పాల్గొన్నారు.

## డా.బిఆర్ అంబేద్కర్ ఆశయసాధనకు కృషిచేద్దాం

**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** పేద, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు అందరం కలిసి కృషిచేద్దామని జిల్లా దళిత నాయకులు దశిమి ప్రసాద్, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఓబులేసు, హ్యూమన్‌రైట్స్ సభ్యులు డాలు రత్నమయ్య,ఎస్టీ నాయకులు డా.గంగన్న, ఎస్డీపిఐ జిల్లా నాయకులు మగ్బూల్ మాల మహానాడు తాలూక నాయకులు ముని వేస్ల్లు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణ నాలుగురోడ్ల కూడలిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్‌చేసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అంతకు ముందు ఎస్బీఐ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డా.బిఆర్ అంబేద్కర్ సేవలను, త్యాగాలను స్మరించుకుంటూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశంలో నాడు వివిధ వర్గాలుగా విడిపోయిన పరిస్థితులను చక్కదిద్దేందుకు సమ సమాజ స్థాపనకు రాజ్యాంగాన్ని రూపొందించి దేశ ప్రజలను ఒకతాటిపై నడిపిన మేధావి అంబేద్కర్ అన్నారు. ఆళ్లగడ్డలో అంబేద్కర్ భవన నిర్మాణానికి అందరం కలిసి కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, ఎస్టీ నాయకులు, బీసీ, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉల్లిందకొండ ఎస్సీ హాస్టల్ నందు డా.బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి

**కల్లూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** ఉల్లిందకొండ ఎస్సీ హాస్టల్ నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ కార్యనిర్వాహణ అధికారి జి నాసరరెడ్డి పాల్గొని డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అరి ్పంచారు. అనంతరం విద్యార్థులతో డా.బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర, మరియు విద్యార్థి దశలో జీవితాన్ని ఎలా మలుచుకోవాలి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జి నాగశేషాచలరెడ్డి, డిప్యూటి మండల అభివృద్ధి అధికారి జి నగేష్, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డన్ యు కల్పన, పంచాయితీ కార్యదర్శి ఎం నాగేశ్వర్‌రావు, సర్పంచ్ ఎం సుంకులమ్మ, టిడిపి సీనియర్ నాయకులు రంగస్వామిరెడ్డి, యుద్దం రమణ, యుద్దం శ్రీకాంత్, విక్రమ్, కేపి తండా వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డా.బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**కర్నూలు విద్య, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** మహనీయుడు డా.బిఆర్ అంబేద ్కర్ ఆశయాలను కొనసాగిద్దామని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి అన్నారు. సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని కర్నూలు పాత బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వేచ్ఛా సమానత్వం, సౌభ్రాతృత్వంతో సామాజిక న్యాయాన్ని దేశ సమగ్రతను చాటిచెప్పిన భారతజాతి ముద్దుబిడ్డ, దేశంలోని అన్ని వర్గాల వారికి ఆర్థిక సామాజిక, విద్య, రాజకీయ రంగాల్లో సమన్యాయం కోసం అతిపెద్ద రాజ్యాంగాన్ని నిర్మించి అంటరానితనంపై అలుపెరగని పోరాటం చేసి సమ సమాజ స్థాపన కొరకు తమ జీవితాన్నే త్యాగం చేసి బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎస్టీయు నాయకులు శ్రీనివాసులు, శేఖర్, హుస్సేన్‌మియా, ఎల్ల నాగరాజు, దేవదాసు, సురేష్, నాగేశ్వర్‌రావు, హనుమంతు, గోవింద్‌నాయక్, జానకి రాముడు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి

**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పట్టణంలోని జనసేన పార్టీ తాలూక కార్యాలయం నందు భారతరాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, మార్గనిర్దేశకుడు భారత రత్న డా.బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర ్భంగా ఆళ్లగడ్డ తాలూక జనసేన పార్టీ ఇంచార్జీ ఇరిగేల రాంపుల్లారెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛా సమానత్వంతో బ్రతుకుతున్నారంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే సాధ్యమయిందన్నారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలను, ఆయన మార్గాలను అన్వేషిస్తు సోదరభావంతో జీవించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకే కాక ప్రతిఒక్కరికి ఆయన ఎంతో మేలు చేశారని కొనియాడారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పేదబడుగుబలహీనవర్గాల ఆశాజ్యోతి డా.బిఆర్.అంబేద్కర్

**- మాజీ ఎంఎల్ఏ శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి, ఎంఎల్సి ఇసాక్‌బాష**

**నంద్యాల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త ప్రతినిధి**

పేద బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డా.బిఆర్.అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ ఎంఎల్ఏ శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి, ఎంఎల్సి ఇసాక్‌బాషలు పిలుపునిచ్చారు. డా.బిఆర్.అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని నంద్యాల పట్టణం బొమ్మలసత్రం కూడలిలోని ఆయన విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, వైకాపా నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు దాల్మిల్‌అమీర్‌బాష, రాష్ట్ర దృశ్యకళల మాజీ డైరెక్టర్ సునీత అమృతరాజ్, వైకాపా కౌన్సిలర్లు , మాజీ కౌన్సిలర్లు, దళితసంఘనేతలు, విద్యార్థి, యువజనసంఘాల నేతలు హాజరై నివాళులరి ్పంచారు. ఈ సందర్భంగా శిల్పార విచంద్రకిషోర్‌రెడ్డి మాట్లాడుతూ భారతరాజ్యాంగ నిర్మాత పేద, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యో ్యతి డా.బిఆర్. అంబేద్కర్ సేవలను త్యాగాలను స్మరించుకుంటూ వారి స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని భావిభారత పౌరులకు, భవిష్యత్ తరాలకు వారు అందించిన త్యాగఫలాలను అందించేందుకు ప్రతి ఒక ఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ గొప్పతనం వల్ల భారతదేశం ప్రపంచ అగ్రగామిదేశాల సరసన ఒకటిగా నిలిచిందన్నారు. దేశంలో నాడు వివిధ వర్గాలుగా విడిపోయిన పరిస్థితులను చక్కదిద్దేందుకు, సమసమాజస్థాపనకు , రాజ్యాంగాన్ని రూపొందించి దేశ ప్రజలను ఏకత్రాటిపై నిలిపి ముందుకు నడిపించిన మేధావి అన్నారు. పేద బడుగు బలహీనవర్గాలన్నీ కూడ అందరితో సమానమని చాటిచెప్పారన్నారు. ఆయన బాటలో ప్రతిఒక్కరు పయనించాలని పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి డా.అంబేద్కర్ స్ఫూర్తితో విజయవాడలో అతిపెద్ద సామాజిక న్యాయవిగ్రహాన్ని నిర్మించి ప్రజలందరికీ ఆయన ఔన్నత్యాన్ని గొప్పతనాన్ని చాటిచెప్పారన్నారు. కోనసీమ జిల్లాను డా.బిఆర్.అంబేద్కర్ జిల్లాగా నామకరణం చేసి ఆయనకు నిజమైన నివాళి అందించారన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాటల్లో కాకుండ చేతల్లో చూపించారని కొనియాడారు. నంద్యాల పట్టణంలో అంబేద్కర్‌విగ్రహాన్ని ఏర్పాటుచేసేందుకు ప్రజా సంఘాలు, దళితసంఘాలు, విద్యార్థి, యువజనసంఘాలు ఒక నిర్ణయానికి రావడంపట్ల శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత, అమృతరాజన్, కౌన్సిలరు రవికుమార్, ఆంజనేయులు, దళితసంఘనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వేడుకలకు తహాసిల్దార్,ఎం.పి.డి.ఓ. డుమ్మా

**తుగ్గలి,ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన తుగ్గలిలో సోమవారం జరిగిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలకు తహాసిల్దార్, ఎం.పి.డి.ఓ గైర్హాజరు కావడంతో మండలంలోని పలువురు మేధావులు,దళిత సంఘాల నాయకులు,రాజకీయ పార్టీ నేతలు మండిపడుతున్నారు. రాష్ట్రంలో మంత్రులు,ఎమ్మెల్యేలు,కలెక్టర్లు, ఆర్డీఓలతో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు అంబేద్కర్ జయంతి వేడుకలను పండుగలాగ నిర్వహిస్తుంటే తుగ్గలిలో మాత్రం తహాసిల్దార్,ఎంపిడిఓలతో పాటు మరికొన్ని శాఖల అధికారులు గైర్హాజరు అయ్యారు. దీంతో కిందిస్థాయి అధికారులతో వేడుకలు జరిపించడంపై ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు,

## గోవులకు పశుగ్రాసం దానం

**తుగ్గలి,ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలోని కాశిరెడ్డి నాయన ఆశ్రమంలోని గోవులకు రాంపల్లికి చెందిన లక్ష్మికాంత్‌రెడ్డి పశుగ్రాసాన్ని సోమవారం దానం చేశారు. ఈఈ సందర్భంగా దాత మాట్లాడుతు తమ గ్రామ ప్రజల ఆరాధ్య దైవం కాశిరెడ్డినాయన ఆశ్రమంలో ఏండు గోవులకు తాను రెండు ట్రాక్టర్ల పశు గ్రాసం ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. అన్ని దానాల కన్న అన్నదానం గొప్ప అననే ఉద్దేశ్యంతో తాను గోమాతాలకు ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాంపల్లికి చెందిన వై.పద్మనాభరెడ్డి, బి.గురుదాస్‌రెడ్డి, దూదెకొండ సుధాకర్,కర్నూలు మహేంద్ర,కర్నూలు జగన్ తదితరులు పాల్గొన్నారు.

## చాగలమర్రిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**చాగలమర్రి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

భారతరాజ్యాంగ బహుజన పితామహుడు, ఎస్‌సి, ఎస్‌టిఇ, బిసి, మైనార్టీల ఆరాధ్యదైవం డాక్టర్‌బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆశాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలకే ంద్రంలో ఉపాధ్యాయసంఘాలు పురవీధుల్లో బైక్‌ర్యాలీ నిర్వహించి అడ్డవాగు దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి జైబీమ్ నినాదాలు చేశారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి వీరభద్రుడు, ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్, సచివాలయాల కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ రవీంద్రారెడ్డి, మండల అధ్యక్షులు మౌలాలి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయరెడ్డి సీనియర్ నాయకులు నారాయణమూర్తి, రషీద్, అహమ్మద్‌ఖాన్, జిల్లానాయకులు ఓబులపతి, సుబ్బరాయుడు, రవిప్రకాష్‌రెడ్డి, దాదాపీర్, నబీసాహెబ్, షరీఫ్, జెలవుద్దీన్, శివరాంక్రిష్ణ, భాస్కరరెడ్డి, లక్ష్మయ్య, సురేష్‌బాబు, శివరామచంద్రన్, తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి డా.అంబేద్కర్

**ఆలూరు,ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** అణగారిన అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ అని జిల్లా ఎమ్మార్పిఎస్ ,ఎంఎస్పీ ప్రచార కార్యదర్శి జిల్లా ఉపాధ్యాక్షులు ముత్యాల గాదిలింగ తెలిపారు. సోమవారం డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సంధర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు అంబేద్కర్ ఎన్నో అవమానాలు ఎదుర్కొని సమాజ స్థాపన కోసం భారత రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి అని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే నేడు అన్ని వర్గాలకు రిజర్వేషన్ల సౌకర్యంకల్పించడంతో పాటు సంక్షేమ ఫలాలు అందించి వారి జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు సుధాకర్, రంగ, మల్లికార్జున, గంగాధర్, మహేష్, కిషోర్‌బాబు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ సోసైటి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**నంద్యాల హాస్పటల్,ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** పట్టణంలోని నందమూరి నగర్‌లో ఉన్న స్టార్ సోసైటి ద్వారా నిర్వహించబడుతున్న నేతాజీ సుబాష్ చంద్రబోస్ అవాసియ హాస్టల్ నందు దేశ గతిని మార్చిన మహోతన్నత వ్యక్తి డాక్టర.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో 38వ వార్డ్ ఇన్‌చార్జి తాటికొండ బుగ్గరాముడు, శిరసాల జంబన్న, డాక్టర్.నందం బాబురావు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతు సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు చేసిన కృషి చిరస్మరణీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ రచనలో కీలకపాత్ర పోషించారని ఆయన కృషి కారణంగానే ప్రపంచంలో భారతదేశం బలమైన ప్రజాస్వామ్యం దేశంగా ఆవిర్భవించిందన్నారు, ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్,చిన్నరాముడు, కళ్యాణ్‌గౌస్, స్టార్ సోసైటి నిర్వామాకుడు గద్దం సుబ్బరాయుడు, హాస్టల్ వార్డెన్ నాగలక్ష్మి, టీచర్స్ లక్ష్మిదేవి, సౌజన్య,యాన్.ఐ.పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగనిర్మాత అంబేద్కర్‌జయంతి వేడుకలు

**రుద్రవరం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన మండలపరిషత్ సమావేశ భవనంలో ఎంపిపి మబ్బుబాలస్వామి, మండల ప్రత్యేకఅధికారి యు.నాగరాజు అధ్యక్షతన ఎంపిడిఓ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో రాజ్యాంగనిర్మాత బిఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు మల్లికార్జునరావు, సిబ్బందితో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండలకే ంద్రంలోని అమ్మవారిశాలపరిధిలో ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ సిబ ్బంది, ఉపాధిహామీ సిబ్బంది, సచివాలయసిబ్బంది, ప్రజాసంఘాల నాయకులు, వికలాంగ సంఘం వ్యవస్థాపకులు మరియదాసు, వికలాంగుల మహిళా అధ్యక్షురాలు శివనాగమ్మ, ఎపి దళితసమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపోగునరసింహులు, ఎపి దళిత జిల్లా ఉపాధ్యక్షులు బుట్టిహుసేన్ గుర్రప్ప, నంద్యాల జిల్లా ఎస్‌సి సెల్ హ్యూమన్‌రైట్స్ ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షులు ఎద్దులచంటి, ఓబయ్య, మాలమహానాడు ఉపాధ్యక్షులు ప్రభాకర్, లాయరు ఓబులేసు, బైరేబ్రహ్మం, అబ్దుల్, స్వామిదాసు, సత్తార్, తదితర నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు ఘన నీవాళి

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్14,ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత,దళిత,గిరిజన,మైనార్టి,బిసిల అభ్యున్నతి కృషి చేసిన డాక్టర్ బీంరాం రాంజీ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు శ్రీశైలం ప్రాజెక్ట్ కాలనీలో ఘనంగా జరిగాయి.స్థానిక కొ-అపరేటివ్ సెంటర్ నందు గల అంబేద్కర్ విగ్రహమునకు రాయలసీమ జిల్లాల మాదిగ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు డి.అచ్చయ్య పూలమాలలతో ఘనంగా నీవాళలు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహు బాషా కోవీదుడు,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్‌బాబా సాహెబ్ అంబేద్కర్ పుట్టిన రోజు వేడుకలు దేశ వ్యాప్తంగా జరుపుకోవడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు.అట్టడుగు జాతిలో పుట్టి ఎన్నో అవమానాలకు ఓర్చుకోని తన జీవాతాన్ని అంకితం చేసి తాను ఏదుర్కోన్న అవమానాలు ఎవ్వరు కూడా పడకూడదని అట్టుడుగున ఉన్నా అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా అయన రాజ్యాంగాన్ని లిఖించాడని తెలిపారు.అటువంటి మహానీయున్ని సేవలు మరవరానివని చెప్పారు.నాటి పాలకులు రాజ్యాంగాన్ని అనుసరించి వారు చేసిన సూచనలన్నింటికి అనువుగా పాలన చేయడం జరుగుతుందని వివరించారు.బారతదేశంలో రాజ్యాంగం అనేది అన్ని జాతులకు,అన్ని మతాలకు,అన్ని వర్గాలకు సామాజిక న్యాయం చేసే విధంగా చట్టాలను రూపోందించాడని తెలిపారు.ఆ మహానీయుడు బారతదేశంలో జన్మించడం బారతజాతికే గర్వకారణం అన్ని పునర్ఘుఘాటించారు.ఆ మహనీయుడిని ఎంత తలచుకున్న తక్కువే అవుతుందని అని అన్నారు.బలహీన వర్గాల కొరకు ఆ త్యాగసీలి కన్నకలలు నేరవేరాలని,అయన అశయ సాదనలో అందరం కలిసి నడవాలని పిలుపునిచ్చారు.

## పండుగలా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**:- ప్రపంచానికే ఆదర్శ నాయకుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్**

**:- అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే అట్టడుగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు**

**పెద్దకడుబూరు,ఏప్రిల్ 14,ప్రభాతవార్త :** న్యాయకోవిదుడు,రాజనీతిజ్ఞుడు,ఆర్థిక వేత్త,అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాట యోధుడు,భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచ ఆదర్శ గొప్ప నాయకుడని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి,ఎంపిపి శ్రీవిద ,వైసిపి మండల కన్వినర్ రామ్మోహన్‌రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,టిడిపి మండల కన్వినర్ బసలదొడ్డి ఈరన్న,ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు ఏసేపు,సర్పంచ్ రామాంజనేయులు,ఎమ్మార్పీఎస్ నాయకులు యువరాజ్,సతీష్,ఆదాం,రవి,ఏపిడబ్ల్యుజె నాయకులు పుల్లయ్య,తదితరులు కొనియాడారు. సోమవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి,వైసిపి నాయకులు,ప్రజా ప్రతినిధులు అంబేద్కర్ వేడుకల్లో పాల్గొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే చిన్నతుంబళం,హెచ్ మురవని,చిన్నతుంబళం,బసలదొడ్డి,హెచ్ మురవని,దొడ్డిమేకల, కంబదహాల్,నౌలేకల్,మేకడోన,కల్లుకుంట,చిన్నకడుబూరు,పీకలబెట్ట తదితర గ్రామాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయా గ్రామాల టిడిపి,వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధలు అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

## శ్రీసాయిరాం జూనియర్ కళాశాల విద్యార్థులు స్టేట్ ర్యాంక్

**నందికొట్కూరు,ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీసాయిరాం జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్-2025 హెచ్‌సియల్(ఉర్దు మీడియం)పరీక్ష ఫలితాల్లో స్టేట్ ర్యాంక్ సాధించినట్లు కళాశాల చైర్మన్ పి.సుధాకర్‌రెడ్డి తెలిపారు. మొదటి సంవత్సర విద్యార్థులు ఎస్.అయేషాతస్లీమ్, షేక్ పర్వీన్, షేక్ అస్మా, రెండవ సంవత్సరంలో అయేషా బేగం, షేక్ రెహానా, ఇర్ఫాత్ రెహానా ఉత్తమ ప్రతిభ కనపరిచి ర్యాంక్ సాధించారు. ఈ సంధర్భంగా ఆయన సోమవారం అభినంధన సభ నిర్వహించి భవిషత్తులో కూడ మంచిగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. అనంతరం ఆయన విద్యార్థినీలను శాలువలతో సత్కరించి మోమెంటోలను అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.చిన్న స్వాములు, అధ్యాపకులు ఎస్.మోహిద్దీన్ పీర్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు,

## రాజ్యాంగ నిర్మాత అడుగుజాడల్లో నడుద్దాం

**తుగ్గలి,ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత నా ్యయ కోవిదుడు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మహోన్నతుడు ప్రపంచ మేధావి డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ అని తుగ్గలి మండల పరిషత్ అధ్యక్షులు రాచపాటి రామాంజినమ్మ, వాలంటీర్ల విభాగం జిల్లా అధ్యక్షుడు శబాష్‌పురం హనుమంతు తెలిపారు. సోమవారం స్థానిక ఎం.పి.డి.ఓ.కార్యాలయం ఆవరణంలో డా.బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సంధర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయసాధన కోసం కృషిచేయాలని వారు కోరారు. రాజ్యాంగ పరిరక్షణే ఆయనకు మనమిచ్చిన ఘన నివాళి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రామబ్రహ్మం, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్నకు సహస్ర దీపార్చనలు

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్14,ప్రభాతవార్త**

శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ,మలి ్లకార్జున స్వామివార్లకు సోమవారంసేవలను శాస్రోక్తంగా నిర్వహించారు.రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు.ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు,హరతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు.అనంతరం ఉభమదేవాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరథోత్సవ సేవ జరిపారు.మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్దంగా దీపార్చన,వెండిరథసేవలు నిర్వహించడం అనవాయితి.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,అర్చకస్వాములు,వేద,అగమ పండింతులు పాల్గొన్నారు.

## ప్రపంచమేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

**ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు**

**పగిడ్యాల, ఏప్రిల్ 14,ప్రభాతవార్త :** ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటిసి చిమ్మ బిచ్చన్న సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికిపూలమాలవువేసి ఘనంగా నివాళ్ళుఅర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిన్ననాటి నుండి ఎన్నో కష్టాలు అవమానాలు భరిస్తూ కూడాను వాటిని ఏమీ లెక్కచేయకుండా ఎంతో కష్టపడి ఉన్నత విద్యను అభ్యషించి తాను కష్టపడ్డ విధంగా సమాజంలని అణగారిన వర్గాలు ఎలాంటి ఇబ్బంది పడకూడదనీ, రాజ్యాంగంలో అందరికి సమానమైన హక్కులను కల్పించిన గొప్పమేధావి అన్నారు. ప్రపంచ దేశాలు సహితం ఆయన మేధాసంపత్తిని కొనియాడబడుతున్నారన్నారు. ఆయన త్యాగం ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ ఓఆర్‌డి బిఎల్ నాగేంద్రయ్య, ఎపిఓ మద్దిలేటి, ఎంఈఓ సుభాన్, సూపరింటెండ్‌ంటు నాగేద్రకుమార్, ఎంపిడిఓ కార్యాలయ సిబ ్బంది పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**దళితకాలనీలో డాక్టర్ బిఆర్ ఆంబేద్కర్ జయంతి :** స్థానిక దళితకాలనీలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి జెడ్పీటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటిసి చిమ్మె బిచ్చన్న, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న పూలమాలలువసి ఘనంగా నివాళ్ళుఅర్పించారు. యూత్ ఆధ్వర్యంలో సోమవారం బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళితకాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**ఆదోని అర్బన్,ఏప్రిల్ 14,ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. జైభీమ్ యూత్ ఆద్వర్యంలో ఆర్ట్స్ కాలేజ్ నుండి శ్రీనివాసభవన్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అక్కడ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే అంబేద్కర్‌నగర్‌లో అంబేద్కర్ యూత్ ఆద్వర్యంలో బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ నగర్ ఎంట్రన్స్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాలనీవాసులకు అంబేద్కర్ యూత్ బొబ్బిలి,నరేష్,ప్రహ్లాద్,వెంకటేష్,నరసింహులు ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే అభ్యుదయ దళిత సేవా సంఘం ఆద్వర్యంలో అంబేద్కర్ నగర్ నుండి శ్రీనివాస్‌భవన్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అక్కడ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాలమహానాడు ఆద్వర్యంలో నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రంగన్న,చంద్రమోహన్, లక్ష్మినారాయణ,బసవరాజు,నరసన్న,సాయిరాం,కీర్తికిరణ్,గంగాధర్,కల్లుపోతుల సురేష్,జైభీమ్ యూత్ సురేష్,విజయ్,వినయ్,వెంకట్,నరసింహ, మహేష్,మారెన్న,ఉమేష్,మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**క్రిష్ణగిరి,ఏప్రిల్14,ప్రభాతవార్త :** మండల పరిదిలోని కంభాలపాడు యస్.సి బాలికల హస్టల్ నందు అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో యం.పి.డి.ఓ మెహన్‌కుమార్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.అలాగే వి.ఓ.ఆర్.డి చిన్నలచ్చప్ప,ఏ.ఓ రామస్వామి, ప్రజా సంఘాల నాయకులు జిల్లా విజిలిన్స్ మానిటరీ కమీటీ సభ్యులు నాయకులు ఎరుకలి రాజు,యం.ఆర్.పి.యస్.యస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ హనుమంతు మాదిగ పాల్గొన్నా రు.ఈ సందర్భంగా వారు బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం విద్యార్థులతో కలిసి కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచు కున్నారు.ఈ సందర ్భంగా వారుమాట్లాడుతూ అంబేద్కర్ మనం కోసం చేసిన త్యాగాల ను విజయాలను విద్యార్థులకు వివరించారు.గొప్ప సంఘసంస్కర్త అయినడాక్టర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14వ తేదిన మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో జన్మించారు.ఆయన తన జీవితాం ం సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేశాడు. భారత రాజ్యాంగంలో ముసాయిదా కమీటీ అధ్యక్షుడిగా ఉంటూ ప్రతి ఒక్కరికి సమాన ఫలాలు అందేలా రాజ్యాంగ రూపకల్పన చేశాడు.ఆనాడు ఆయన చేసిన పని వలన నేడు అణగారిన వర్గాల ప్రజలు అందిరితో సమాన ఫలాలు పొందుచున్నారు.మీరందరు మంచి విద్యనభ్యసించి ఆయన చూపిన బాటలో నడిచి ఉన్నత శిఖరాలను అందుకోవాలని కార్య క్రమంనకు హాజరైన వక్తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు రామలక్ష్మి,యం.పి టి.సి సభ్యురాలు చంద్రమ్మ,యస్.సి వార్డన్‌వెంకటేశ్వర్లు,బి.సి వార్డన్ శంకర్,గ్రామనాయ ుకులు భాస్కరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మాది రైతు సంక్షేమ అనుకూల ప్రభుత్వం

**– జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి**



**బనగానపల్లెరూరల్, ఏప్రిల్14, ప్రభాతవార్త:** టీడీపీ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, రైతుల సంక్షేమం, అనుకూలతనే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర పౌరసరఫరా సంస్థ ఆధ్వర్యంలో జొన్న పంట కొనుగోలు కేంద్రాన్ని బనగానపల్లెలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ ఒక క్వింటా జొన్నలు కనీస మద్దతు ధర రూ.3371గా ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. అదే విధంగా రైతు సేవా కేంద్రాల ద్వారా జొన్న పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయుటకు రైతులు కనీస నాణ్యత ప్రమాణాలు పాటించాలని మంత్రి సూచించారు. గతంలో నంద్యాల జిల్లాలో క్వింటా జొన్నకు కనీస మద్దతు ధర రూ.2400లు ఉండగా రూ.3400లకు పెంచి జొన్న రైతులను ఆదుకోవాలని జిల్లా మంత్రి ఫరూక్ ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రికి వినతిపత్రం అందించామన్నారు. మా వినతి మేరకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి క్వింటా జొన్నలు కనీస మద్దతు ధర రూ.3371లుగా ప్రకటించడం మంచి పరిణామని మంత్రి బీసీ తెలియజేశారు.

**షాదిఖానా భవన నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి :** బనగానపల్లె పట్టణంలోని స్థానిక పాతబస్టాండ్ సమీపంలో నిర్మాణం చేపట్టిన షాదిఖానా భవన నిర్మాణ పనులను సోమవారం మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పరిశీలించారు. షాదిఖానా నిర్మాణ పనులను పర్యవేక్షించి త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. గడిచిన ఐదేళ్లల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన షాదిఖానా భవన నిర్మాణ పనులను తిరిగి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నిధులు కోటి రూపాయలు విడుదల చేసి పనులను పట్టాలెక్కించామని మంత్రి తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

**కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిచిప్పగిరి లక్ష్మీనారాయణ**

**చిప్పగిరి, ఏప్రిల్, 14, ప్రభాతవార్త** రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని ఆలూరు తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చిప్పగిరి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సోమవారం అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన చిప్పగిరి దళిత కాలనీ నుండి ఊరేగింపుగా వచ్చి చిప్పగిరి బస్టాండ్ నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా ఇన్చార్జి యుఓఆర్ డి బాలన్న, సూపర్డెంట్ శ్రీనివాసులు, చిప్పగిరి పంచాయతీ కార్యదర్శి ప్రమీల ఆధ్వర్యంలో బస్టాండ్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలను ముమ్మరంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మార్పీఎస్ నాయకులు హాజరై మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి ప్రసంగించారు. ఈరోజు అన్ని కులాల అన్ని మతాలకు రిజర్వేషన్లను ఏర్పాటు చేసి సమన్యాయం చేసిన గొప్ప మహా వ్యక్తి అని కొనియాడారు. అలాగే చిన్నతనం నుండి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అవలంబించి, అంటరానితనాన్ని రూపుమాపిన మహనీడని ఇలాంటి మహనీయుడిని తలుచుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ యువ నాయకులు జీఎస్ నెట్టికంటయ్య మాదిగ ఆధ్వర్యంలో చిప్పగిరి అంబేద్కర్ సంఘ యువ నాయకులు ఆధ్వర్యంలో చిప్పగిరి పాత చర్చి నుండి బస్టాండ్ వరకు సాయంత్రం ఊరేగింపు నిర్వహించి అంబేద్కర్ కు పూలదండలు వేసి,నివాళులు ఘనంగా నివాళు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పోస్టుమాస్టర్ స్వామి దాసు, కరెంటు గోవిందు, దేగులపాడు మంజునాథ్ డీలర్ రామయ్య, మాన కింద లక్ష్మన్న, బిలెకంటి రమేష్, వినోద్ కుమార్, క్లింటన్, తో పాటు చిప్పగిరి దళిత సంఘం యువ నాయకులు, ఎమ్మార్పీఎస్ యువ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నోరు అదుపులో ఉంచుకోకపోతే మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది

**: ఎమ్మెల్యే విరుపాక్షికి ఉండే ప్రజా అభిమానం నీకుందా**
**: ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పై విరుచుక్కపడ్డ మైనార్టీ నాయకుడు**



**చిప్పగిరి, ఏప్రిల్, 14, ప్రభాతవార్త** ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి నోరు అదుపులో ఉంచుకో నోరు అదుపులో ఉంచుకోకపోతే మూల్యం చెల్లించుకోక నీకు తప్పదు అని చిప్పగిరి మండల మైనార్టీ నాయకుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సర్వర్ ఖాన్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రమైన చిప్పగిరి లో తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత రెండు రోజుల క్రిందట కర్నూల్ డి డి ఆర్ సి సమావేశంలో ఆలూరు సమస్యలపై ఇన్చార్జి మంత్రి కి ఎమ్మెల్యే విరుపాక్షి సభలో మాట్లాడుతుండగా, అనవసరంగా సాటి ఎమ్మెల్యే అనేది లేకుండా నోటికి చెప్పడానికి పలకడానికి రాని పదజాలాలతో ఎమ్మెల్యే విరుపాక్షిపై ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యే ప్రజా సమస్యల గురించి మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో ఉన్న సమస్యలను మాట్లాడుతుండగా పక్క నియోజకవర్గ ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మీ ప్రభుత్వంలో మీరు ఏమి పీకినారు అని మాట్లాడ్డం అగౌరవపరచడం ఏమిటన్నారు. అధికార దుహంకారముతో సాటి ఎమ్మెల్యే పై మాట్లాడటం కరెక్ట్ కాదని తప్పుపట్టారు. ఆదోని ఎమ్మెల్యే వెంటనే ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే నీకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## కటకంభరత్‌కుమార్ అరోపణలన్ని అవాస్తవమే

**–డా. విజయబాబు**



**నంద్యాల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల పదా ్మవతినగర్‌కు చెందిన భూవివాదానికి సంబంధించి కటకంభరత్‌కుమార్ తనపై చేస్తున్న ఆరోపణలన్ని అవాస్తవమని నంద్యాలకు చెందిన డా.విజయబాబు సోమవారం తెలిపారు. తాను 15సంవత్సరాలుగా నంద్యాలో వైద్యవృతి ్తని కొనసాగిస్తున్నానని, తన తండ్రి సుధాకర్‌బాబు, భరత్‌కుమార్‌లకు పద్మావతినగర్ సొసైటీకి మధ్య సుమారు 15సంవత్సరాలుగా పా ్లట్‌ల కేటాయింపులో గొడవలు నడుస్తున్నాయన్నారు. నంద్యాల టుటౌన్ పరిధిలో భరత్‌కుమార్‌పై మూడు నుంచి నాలుగు కేసులు, చీటింగ్ కేసులు నమోదు అయ్యాయన్నారు. తన ఇంటి ముందు ఉన్న ప్లాట్ విషయంలో మానాన్న సుధాకర్‌బాబు టుటౌన్ పోలీస్‌స్టేషన్‌లోను, నంద్యాల కోర్టులో పిటిషన్ వేశారన్నారు.ఈ ప్లాట్ పిటిషన్ కోర్టులో ప్రస్తుతం ప్రొసీడింగ్ నడుస్తున్నా కూడ భరత్‌కుమార్ తరుచూ మీడియా మందుకు వచ్చి డా.విజయబాబుతో ప్రాణహాని ఉందని అని అంటున్నారన్నారు. తాను ప్లాట్ ఆక్రమించాననడం , మారణాయుధాలతో దాడిచేశామనడం అవాస్తవమన్నారు. భరత్‌కుమార్ చీటింగ్‌కేసులో రిమాండుకు వెళ్లి వచ్చారన్నారు. మానాన్నకు ఆయనకు రెండు సంవత్సరాల క్రితం జరిగిన వీడియోను ఎడిట్ చేసి ఇప్పుడు మీడియాకు అందించి తన హాస్పిటల్‌పై, నా వైద్య వృత్తిమీద దెబ్బతీసేలా వ్యవహరించడం పద్ధతికాదన్నారు. వాస్తవాలను పరిశీలింవచి తనకు సంబంధంలేని విషయాల్లోకి హాస్పిటల్‌ను, వైద్యవృత్తిని తీసుకువెళ్లవద్దని కోరారు. చట్టంపై నాకు నమ్మకం, గౌరవం ఉందని, చట్టపరిధిని తాను ఏనాడు దాటి వ్యవహరించలేదన్నారు. కోర్టు పరిధిలో ఉన్న స్థలంపై కోర్టు ఏ విధంగా తీర్పు ఇచ్చినా శిరసావహిస్తానన్నారు. నంద్యాల పట్టణ ప్రజలకు తన గురించి తెలుసునని, తరుచూ తన ఆసుపత్రి పేరును వినియోగిస్తే చట్టప్రకారం కోర్టును ఆశ్రయించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటానని డా.విజయబాబు తెలియజేశారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**– వేరు .. వేరుగా సందడి చేసుకున్న కూటమి,వైసీపీ,వామపక్షాలు,దళిత,ముస్లీం సంఘాలు**



**కోడుమూరు,ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం కోడుమూరులో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలల్లో కూటమి పార్టీతో పాటు,వైసీపీ, కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం,దళిత,ముస్లీం సంఘాలు,మాల మహనాడు ప్రతినిధులు,వామపక్ష పార్టీ,జనసేన పార్టీల నాయకుల సారధ్యంలో వేరు వేరుగా ఘనంగా జరుపుకున్నారు. ఆయా దళిత సంఘాల ప్రతినిధులు పట్టణ పురవీధుల గుండా అంబేద్కర్ జయంతి వేడుకలను ఎంతో ఉత్సాహంగా నిరాడంబరంగా నిర్వహించూ కుంటూ భారీ ప్రదర్శనలు నిర్వహించారు. ప్రదర్శనలల్లో అంబేద్కర్ అమర్‌రహే అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ వేడుకల సందర్భంగా కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరితో పాటు కూటమి పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీగా ఇక్కడకు వచ్చి అంబేద్కర్ జయంతి వేడుకల కార్యక్రమాలల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యేతో పాటు కూటమి నాయకులు అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అలాగే స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ భాగ్యరత్న,పంచాయతీ కార్యదర్శి అజయ్ భాస్కర్,పాలక వర్గంతో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంద్రయ్య,వైసీపీ శ్రేణులంతా అంబేద ్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు గోపాల్‌నాయుడు, గంగాధర్ నాయుడు, ఎల్లప్పనాయుడు,ఇ.రవీంద్ర గౌడ్,బడెసా గౌడ్,బలరామ్,మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి మునుస్వామి,వైసీపీ నాయకులు బరుసు రఘునాథ్‌రెడ్డి,లాయర్ ప్రభాకర్,బి.రమేష్ నాయుడు, క్రిష్ణారెడ్డి, రవికుమార్‌రెడ్డి,బొరెల్లి సోమన్న,మాదుగుండు సురేష్,ఆకుల రవి,శివరాముడు, లింగమయ్య,మాదులు,కరెంట్ మల్లారెడ్డి,లింగమూర్తి, విష్ణుదాస్, ఫోటో రాజు,నాగేష్‌లతో పాటు వామపక్షాల నాయకులు ముస్లీం సంఘాల ప్రతినిధులు,జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియేట్ పరీక్షల్లో చరిత్ర సృష్టించిన కేజీబివి విద్యార్థినిలు

**–జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**



**కర్నూలు విద్య, ఏప్రిల్ 14, ప్రభాతవార్తః** ఇంటర్మీడియేట్ పరీక్షల్లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల విద్యార్థినిలు చరిత్ర సృష్టించారని కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొనా న్నరు. సోమవారం మూడ కేజీబివి విద్యార్థినులు వారి అద్భుతమైన విజయాలను సాధించడం ద్వారా జిల్లా కలెక్టర్‌ను కలిసి అభినందనలు పొందారు. పంచాలింగాల కేజీబివికి చెందిన టి మానస 992 మార్కులు, గుడూరుకు చెందిన యు సునిత 983 మార్కులు, ఓర్వకల్లు కేజీబివికి చెందిన బి హరిత 913 మార్కులు సాధించరన్నారు.ఈసందర ్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థినులను ఘనంగా సన్మానిస్తు వారి కృషిని పట్టుదలని మరియు విద్యాప్రతిష్టను ప్రశంసించారు. పేదరికం ప్రతిభకు అడ్డుకాదు అని పేర్కొంటూ ప్రతిభావంతులైన ఈవిద్యార్థులకు జిల్లా పరిపాలన సంపూర్ణ సహకారం అందిస్తుందని కలెక్టర్ హామీఇచ్చారు. వారు అధిక ఆశయాలతో ముందుకు సాగాలని అదే పట్టుదలతో వారి ప్రయాణాన్ని కొనసాగించాలని విద్యార్థినులను ప్రొత్సహించారు. ఈ విద్యార్థినిలకు 2025 ఏప్రిల్ 15న విజయవాడలో ఆంధ్రప్రదేశ్ గౌరవనీయ మానవ వనరుల అభివృద్ధి మం త్రి చేతుల మీదుగా ప్రతిష్టాత్మక సన్‌షైన్ స్టార్ అవార్డులు అందనున్నాయి. ఈవిజయం జిల్లాలోని ఇతర విద్యార్థులకు కూడ స్పూర్తిగా నిలిచేలా చేస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

## గ్రామ సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు సర్పంచ్ చలవాది రంగమ్మ

**హోళగుంద ఏప్రిల్ 14, ప్రభాతవార్తః** గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ ఈ ఓపిఆర్డి చక్రవర్తి పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ అన్నారు ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చలవాది రంగమ్మ ఈ ఓ పి ఆర్ డి చక్రవర్తి పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు దేశం కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రధానమైన సమస్యలు రోడ్డు డ్రైనేజీ వేసవికాలంలో దృష్టిలో ఉంచుకొని నీళ్లు పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు వార్డ్ మెంబర్లు సర్పంచ్ గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు గ్రామంలో ముఖ్యంగా త్రాగునీళ్ల సమస్య డ్రైనేజీ సమస్య పారి శుద్ధ పనులు సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు గ్రామంలో ఉన్న సమస్యలను అర్జీల రూపంలో సర్పంచి పంచాయతీ కార్యదర్శి అందించారు గ్రామస్తులు కూడా వేసవి కాలనీ దృష్టిలో ఉంచుకొని నీరును పొదుపుకో వాడుకోవాలని సర్పంచ్ పంచాయతీ కార్యదర్శులు తెలియజేశారు గ్రామంలోని అన్ని కాలనీలలో నీళ్ల సమస్య డ్రైనేజీ సమస్య పైప్లైన్ లీకేజీ డ్రైనేజీ క్లీనింగ్ సమస్య లేకుండా పరిష్కరించే విధంగా చరలు చేపడతామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపపతి కూటమి నాయకులు పంపావతి ఎర్ర స్వామి పంపాపతి సిబిఎన్ ఆర్మీ మోయిన్ అశోక్ ప్రసాదు వలి భాష ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్ గ్రామస్తులు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**– అంబేద్కర్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం**



**బేతంచెర్ల, ఏప్రిల్14, ప్రభాతవార్త:** దేశంలోని బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాంగంలో అన్ని రకాల హక్కులు కల్పిస్తూ రాజ్యాంగ నిర్మాతగా నిలిచిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం పట్ల పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు, కుల సంఘాల ప్రతినిధులు, విద్యావంతులు హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా సోమవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు వివిధ రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, కుల సంఘాలు చేరుకుని పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే తహసీల్దార్ కార్యాలయం, ఎంపిడివో కార్యాలయం, నగర పంచాయతీ కార్యాలయం, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా కార్యాలయాల అధికారులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అలాగే ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో సీఐ బి.ఆర్.కృష్ణయ్య, ఎస్ఐ రమేష్‌బాబులు చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను వారు ప్రారంభించారు. క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు ఎస్ఐ రమేష్‌బాబు కబడ్డీ ఆడడం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గరుడ వాహనం పై శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి గ్రామోత్సవం

**బేతంచెర్ల, ఏప్రిల్14, ప్రభాతవార్త:** పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో కొలువైన శ్రీ చెన్నకేశవస్వామి తిరుణాల మహోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి గరుడ వాహనం పై భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజాము నుండే స్వామి అమ్మవార్లకు అర్చకులు, వేదపండితులు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. సాయంకాలం ప్రత్యేకంగా అలంకరించిన గరుడ వాహనం పై శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి మంగళవాయిద్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తుల గోవింద నామస్మరణల మధ్య గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకుని తన్మయులయ్యారు.

## అంబేద్కర్ అందరివాడు..

**– అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి**
**– రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ**

**దేవనకొండ, ఏప్రిల్14, ప్రభాతవార్త;** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ అందరివాడని, ప్రపంచమేధావి, సంస్కరణలకు ఆద్యుడు అంబేద్కర్ అని రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు పేర్కొన్నారు. సోమవారం 134వ అంబేద్కర్ జయంతి వేడుకలను దేవనకొండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సా ్థనిక బస్టాండు ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా.బి.ఆర్. అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని చెప్పారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కుల వల్లే దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తిరగ గలుగుతున్నామన్నారు. ఈ రాజ్యాంగమే లేకపోతే మన బతుకులు మారేవి కాదన్నారు. సింబల్ ఆఫ్ ఈక్వాలిటీ డా.బి.ఆర్.అంబేద్కర్ అని, అందుకే ప్రపంచంలో ఏ ఒక్కరికీ దక్కని గౌరవం అంబేద్కర్ సొంతమని, అందుకే ఆయన అందరివాడు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మాజీ జెడ్పిటీసీ ఉచ్చీరప్ప, రామారావునాయుడు, మల్లికార్జునగౌడ్, రాజశేఖర్‌గౌడ్, కాకర్ల శాంతకుమార్, మండలంలోని వివిధ గ్రామాల టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం

**కొలిమిగుండ్ల , ఏప్రిల్14, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా గ్రామంలోని యువకులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరానికి కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సీఐ రమేష్‌బాబు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐ రమేష్‌బాబు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. అలాగే మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ మన దేశం యొక్క కీర్తిని ప్రపంచ దేశాలకు చాటిన ఆ మహానేతకు నివాళుర్పించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.శివరామిరెడ్డి, గూడూరు నాగార్జునరెడ్డి, టైలర్ రాముడు, రాంమోహన్, మీసేవ సుధాకర్, జీవయ్య, రామాంజనేయులు, నాగన్న, మందా నారాయణ, శ్రీరామ్, కేశవరెడ్డి, బాలకొండి, శ్రీను, రామకృష్ణ యాదవ్, రత్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను బిజెపి సాధిస్తుంది.

**ఆదోని ఏప్రిల్ 14 ప్రభాతవార్త.** అంబేద్కర్ ఆశయాలను బిజెపి పార్టీ సాధిస్తుందని బిజెపి కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి ఆదూరి విజయ్ కృష్ణ అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకుని, ఆదోని పట్టణంలోని గణేష్ సర్కిల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించబడిరు. అనంతరం ఆదూరి విజయ్ కృష్ణ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ గారి సేవలు, సమాజానికి అందించిన అమూల్యమైన మార్గదర్శనం గురించి వివరించారు. "అంబేద్కర్ మనకు ఇచ్చిన రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్య బలాన్ని నిలబెట్టే శక్తిగా నిలుస్తోంది. ఆయన చూపిన మార్గంలో నడిచే ప్రతి ఒక్కరూ సమానత్వాన్ని, న్యాయాన్ని, స్వేచ్ఛను అనుసరించాలి," అని పేర్కొన్నారు.అవకాశాల సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహాత్ముడు అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదోని నార్త్ మండల అధ్యక్షులు మహదేవ్, అమరావతి నగర్ కౌన్సిలర్ లలితమ్మ,ఎక్స్ కౌన్సిలర్ మధుసూదన్ శర్మ,మల్లికమ్మ, మహిళా మోర్చా నాయకురాలు రత్నబాయి, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అంజయ్ కుమార్,యువ మోర్చా మండల అధ్యక్షులు శివ, వాల్మీకి సాయి ప్రసాద్, తాయన్న వాల్మీకి , చంద్ర వాల్మీకి , నరసింహులు, పరమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభకు కొందరు అధికారులు డుమ్మా.

**ఆదోని రూరల్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త.** అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నాగలాపురం గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు అయితే ఈ గ్రామ సభకు సచివాలయ సిబ్బంది కొందరు మాత్రమే హాజరయ్యారు కొందరు అధికారులు డుమ్మా గ్రామ సభలో సమస్యలు ఉంటే అడిగేందుకు గ్రామసభ నిర్వహిస్తారు అయితే గ్రామ సభకు కొందరు అధికారులు డుమ్మా ఆ శాఖకు సంబంధించిన సమస్యలను ఎవరిని అడగాలని గ్రామ ప్రజలు వాపోయారు సోమవారం నాగులాపురంలో జరిగిన గ్రామ సభలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ విలేజ్ రెవెన్యూ సర్వేర్ మహిళా పోలీస్ ఈ శాఖలకు సంబంధించిన ముగ్గురు అధికారులు గ్రామ సభకు హాజరు కాలేదు ముఖ్యంగా గ్రామంలో రేషన్ డీలర్లకు రేషన్ తక్కువ రావడం పలు అంశాలపై రెవెన్యూ అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంటుంది రెవెన్యూ అధికారులు హాజరు కాకపోతే ఇంకా సమస్యలు ఎక్కడ పరిష్కారం అవుతాయని గ్రామస్తులు ఆరోపించారు ఇదే విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శి పెద్దయ్యను వివరణ కోరగా సోమవారం గ్రామసభ ఉందని సచివాలయ సిబ్బంది అందరికీ తెలియపరచానని వాళ్లు హాజరు కాలేదని తెలిపారు ఈ విధంగా గ్రామ సభలకు అధికారులు డుమ్మా కొడితే గ్రామాల్లో సమస్యలు ఎక్కడ పరిష్కారం అవుతాయని ఇలాంటి అధికారులపై పై స్థాయి అధికారులు చర్యలు గ్రామస్తులు కోరుతున్నారు

## అంబేద్కర్ జయంతి పండుగలో బడుగులదే హంగామా.



**ఆదోని ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి పండగ వేడుకలు బడుగు,బలహీన వర్గాల ప్రజలు ఆ కులం,ఈ కులం అని తేడా లేకుండా అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాలు,ప్రభుత్వ, ప్రైవేటు రంగాలకు చెందిన కార్యాలయాలులో అంబేద్కర్ చిత్రపటానికి కుటుంబాలు సమేతంగా పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించడమే కాకుండా పట్టణంలోని శ్రీనివాస భవన్ సర్కిల్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు పెద్ద ఎత్తున తరలివచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. టిడిపి నియోజకవర్గ మాజీ ఇంచార్జి గుడిసె కృష్ణమ్మ నివాసం వద్ద చిత్రపటార్ నివాళులర్పించి, విగ్రహం వద్దకు బైక్ ర్యాలీ నిర్వహించే పూలమాలాలు వేసి నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో బోయ నీలకంతప్ప సమక్షంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్టియు పట్టణ,మండల సమితిల ఆధ్వర్యంలో వీర చంద్ర యాదవ్,ఎంసి.సుంకన్న సమక్షంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ ఫెడరేషన్ దస్తగిరి నాయుడు సమక్షంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమాన్ని దర్శించి నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి అని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రచించకపోతే ఇప్పటికే ఎప్పటికీ అగ్రవర్ణాల చేతిలో పెట్టుబడి పెత్తందారుల చేతిలో కీలుబొమ్మలుగానె నిలిచిపోయే పరిస్థితిలో ఉండేవని గుర్తు చేశారు. అంబేద్కర్ విగ్రహం ముందు రక్త నిది శిబిరంతోపాటు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఎస్సీ కాలనీలో అంబేద్కర్ జయంతి

**ప్యాపిలి ఏప్రిల్ 14ప్రభాతవార్త:** ప్యాపిలి పట్టణంలో సోమవారం ఎస్సీ కాలనీ వాసులు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. బిఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి ఎస్సై మధుసూదన్, ఏపిఓ శ్రీవిద్య, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రాజా నారాయణ మూర్తి, ఖాజాపిరా, ప్రిన్సిపల్ మధు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు సుందరం, ఆవుల నాగరాజు, ఆవుల రామకృష్ణ, వెంకటేష్, కలచట్ల జయరామయ్య, మత్తు బాబు, ఆవుల కంబగిరి,తిమ్మరాజు, రాజశేఖర్, రమేష్, రాజశేఖర్, రామచంద్రుడు, పకీరప్ప, రాష్ట్ర యువసేన అధ్యక్షులు ఆవుల రాము, సతీష్, హరి, సుబ్బరాయుడు, నరేష్, చిరంజీవి, అనిల్, రవి, మిల్టన్ రాజు, సాగర్, చంద్ర, శ్రీకాంత్, రవితేజ, రఘు, రాముడు, రాంబాబు, రంగనాయకులు, నాగరాజు, దశరథ తదితరులు పాల్గొన్నారు....

## పైపాలెంలో మరమ్మతులు చేపట్టిన విద్యుత్ శాఖ..



**మిడుతూరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** మండలంలోని పై పాలెం గ్రామంలో కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేసే కార్యక్రమానికి విద్యుత్ శాఖ అధికారులు శ్రీకారం చుట్టారు. గ్రామంలో ఇటీవల కిందకు వేలాడిన విద్యుత్ తీగల వల్ల వరిగడ్డికి నిప్పు రాసుకోవడంతో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ క్రాంతి కుమార్ ఆదేశాల మేరకు విద్యుత్ సిబ్బంది వెంటనే గ్రామానికి వెళ్లి విద్యుత్ తీగల కిందికి వేలాడకుండా మరమ్మత్తులు చేపట్టారు. దీంతో టిడిపి నాయకులు నాగేశ్వరరావు తో పాటు స్థానికులు విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

మహా పురుషుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్..... మిడుతూరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త: రాజ్యాంగ సృష్టికర్త, మహనీయుడు, మహా పురుషుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవిష్యత్ తరానికి చూపిన మార్గదర్శకాలు ఎన్నో ఫలితాలు ఇచ్చాయని మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి అన్నారు. మిడుతూరు మండలంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయం ఆవరణలో బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. చౌట్కూరు గ్రామంలో అంబేద్కర్ చిత్రపటాన్ని గ్రామమంతా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ సృష్టికర్త ఆయన చూపిన మార్గాలు ప్రతి ఒక్కరికి ఎంతో మేలు కలుగుతున్నాయని, ఆయన ఆశయాలు యువకులు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. జాతి, వర్గ, లింగ వివక్షలు లేకుండా సమానత్వం కోసం పోరాడిన మహాపురుషుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుండం సర్వోత్తమ రెడ్డి ,పెద్ద మోలాలి ,చిన్న మోలాలి, రామకృష్ణ ,చంద్రుడు, నాయుడు, వెంకటేశ్వర్లు ,శ్రీనివాసులు ,నరసింహ గౌడ్, ఆనందరాజు, స్వామిన్న, హుస్సేన్ ,గంధం కరుణాకర్ ,గంధం సామేలు, సబ్బు ,తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా పూలమాలలు



**నందికొట్కూరు,ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** స్థానిక సీఎస్ఐ చర్చి హైస్కూల్ పూర్వ విద్యార్థులు అంబేద్కర్‌ను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలనకై నిరంతర పోరాటం చేసి బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని నిలిపిన ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత, భారతదేశ దిక్సూచి, ప్రపంచ మేధావి గా పేరుగాంచిన భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా యావత్ ప్రపంచానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ,... ఆయన ఆశయ సాధనకై పోరాటం చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సతీష్, వాసు, నాగరాజు, బోలు, ఖాజా, హనుమన్న, అయ్యన్న,ప్రసాద్, ఆనంద్, శిబిశి బాషా, రఫీ పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో ఆదిత్య కళాశాల విద్యార్థినీ ప్రతిభ



**ఆత్మకూరు,ఏప్రిల్14,ప్రభాతవార్త:** ఇంటర్ ఫలితాలలో ఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థినీ జూనియర్ బైపిసిలో 430మార్కులు సాదించి విద్యార్థిని తమ ప్రతిభను కనపరిచింది. అటవీశాఖలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటి రేంజర్ గురువయ్య కుమారి దంపతుల కుమార్తె ఇంటర్ ఫలితాలలో ప్రతిభ కనపరచడంతో కళాశాల ప్రిన్సిపల్ సాయికుమార్ నాయుడు, అద్యాపకులు, తోటి విద్యార్థులు, కుటుంబ సభ్యులు హర్శం వ్యక్తం చేశారు. 2025 - 2026 విద్యా సంవత్సరానికి మొదటి సంవత్సరానికి ఇంటర్ పలితాలలో అత్యధిక మార్కులు సాధించిన దళిత అనిముత్యానికి పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటి రేంజర్ గురువయ్య మాట్లాడుతూ కష్టపడి చదువుతే రాబోయో భవిష్యత్‌లో ఎన్నో శిఖరాలు చేరుకోవచ్చని వివరించారు. పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దడం తమ తల్లిదండ్రుల చేతులో ఉందని వివరించారు. ఇంటర్ బైపిసి ఫలితాలలో అత్యధిక మార్కులు సాదించిన బొల్లెపోగు హన్సిసాత్విక తరపున కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గోమరణాలపై అసత్యప్రచారం తగదు

**- కరుణాకరరెడ్డి మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్రచేస్తున్నారు : రాష్ట్రమంత్రి**

**నంద్యాల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త ప్రతినిధి** ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా తిరుమల తిరుపతి దేవస్థానంపై భూమనకరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేయడం తగదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం నంద్యాలలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎన్ఎండి.ఫరూక్ మాట్లాడుతూ కరుణాకరరెడ్డి మతవిద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అదో నల్లరాయి. .దానిమీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ గతంలో వెంకటేశ్వరస్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకరరెడ్డి మరో దు ష్ప్రచారానికి తెర లేపారన్నారు. ప్రజల్లో అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టిటిడిపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫరూక్ అన్నారు. గోశాలలో 100ఆవులు చనిపోయాయంటూ కరుణాకరరెడడ్డి చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. గోశాలలోని ఆవులు, వృద్దాప్యం, డెలివరీ సమయంలో, వ్యాధులతో నెలకు సగటు 10 ఆవులవరకు మృత్యువాతపడుతుంటాయన్నారు. గత ఐదేళ్ల గణాంకాలు చూస్తే స్పష్టమవుతుందన్నారు. కరుణాకరరెడ్డి ప్రెస్‌మీట్‌లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివికాదని, ఎక్కడివో అని.. .వాటిని అడ్డుపెట్టుకుని టిటిడిపై తప్పు డు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. టిటిడి గోశాలలో 260మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణను సక్రమంగా చూసుకుంటుంటే టిటిడి పట్టించుకోవడం లేదని తప్పుడు ప్రచారం చేశారని తెలిపారు. గోశాలలోని 2,668 ఆవులకు జియోట్యాగ్ చేసి ప్రతిరోజు పర్యవేక్షిస్తుంటే జియోట్యాగ్ తీసివేశారంటూ విషప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గోశాలలో గత ప్రభుత్వ హయాంతో పోల్చుకుంటే ఇప్పుడు ఆధునాతన సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతిరోజు శుభ్రపవడం, బ్లీచింగ్ పౌడరు వేస్తున్నారన్నారు.



సహజమరణం పొందిన ఆవులకు పోస్టుమార్టం చేయడం ఏ ప్రభుత్వ హయాంలోను జరుగలేదన్నారు. ఏదేని ప్రమాదంతో అనుమానాస్పదంతో జరిగితే తప్పనిసరిగా పోస్టు మార్టం నిర్వహిస్తారని స్పష్టం చేశారు. జనన, మరణాల రిజిష్టరును గోసంరక్షణశాలలో ప్రతిరోజు క్రమం తప్పకుండ నమోదు చేస్తున్న విషయం తెలిసి కూడ దురుద్దేశపూర్వకంగా రిజిష్టరు నమోదు చేయడం లేదంటూ వ్యవస్థపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. నేను నాస్తికుడినని స్వయంగా కరుణాకరరెడ్డి ప్రకటించుకున్న విషయం వాస్తవం కాదా అన్ని ప్రశ్నించారు. కరుణాకరరెడ్డి టిటిడి చైర్మన్‌గా పనిచేసిన సమయంలో ప్లాస్మా, టీవీలకుంభకోణం, తాళిబొట్లకుంభకోణం, టికెట్లు అమ్ముకోవడం, డాలర్లు మాయం చేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడలేదా అని అడిగారు. కోవిడ్‌సమయంలో స్వామి వారి ప్రసాదాలను దారి మళ్లించి అపచారాలకు పాల్పడిన చరిత్ర కరుణాకరరెడ్డిది కాదా, కరుణాకరరెడ్డి కుమార్తె నీహారెడ్డి పెళ్లిని క్రైస్తవ మత ఆచారాలతో చేసిన మాట వాస్తవం కాదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కరుణాకరరెడ్డి అవినీతి, అక్రమాలతో టిటిడి ఖజానాను దారిమళ్లించి కమిషన్లు కొట్టేశారని, తిరుపతి కొండపై అన్యమత ప్రచారాన్ని ప్రోత్సహించింది, ఏడు కొండలను ఐదు కొండలుగా మార్చు కుట్రచేసింది, టిటిడిని కూడ ప్రైవేట్ లిమిటెడ్ గా మార్చే చర్యలకు పాల్పడింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. చేసిన తప్పుడు పనులకు విధులకు దూరం అయిన హరనాథరెడ్డి అనే వ్యక్తికోసం టిటిడిపై తప్పుడు ప్రచారాలు చేస్తారా అని అన్నారు. టిటిడి ప్రతిష్టకు భంగం కలిగేలా అసత్య ఆరోపణలు చేస్తున్నందున పోలీసులు పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవలని మంత్రి ఎన్ఎండి.ఫరూక్ కోరుతున్నారు.

# బలహీనవర్గాల జీవితాల్లో వెలుగు నింపారు



**ఆదోని ఏప్రిల్ 14 ప్రభాతవార్త.**
బడుగు బలహీన వర్గాల్లో అంబేద్కర్ రాజ్యాంగం వల్ల సామాజిక న్యాయం జరిగిందని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నాయుడు అన్నారు సోమవారం డాక్టర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆదోని పట్టణంలో సన ఫంక్షనల్ నందు టిడిపి ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి స్థానిక నేతలతో కలిసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం, సమాజంలోని రుగ్మతలపై అంబేద్కర్ తన చివరి శ్వాస వరకు పోరాడారు రాజ్యాంగ ఫలాలతో బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో అంబేద్కర్ వెలుగులు నింపారు భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా. స్వాతంత్రోద్యమ వీరుడిగా. ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారు దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానం అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారు దేశంలోని సమానత్వం, గౌరవం కల్పించాలని పరితపించి అణగారిన వర్గాల సంక్షేమం కోసం సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా గళమెత్తిన ఉద్యమకారుడు అన్నారు

# సబ్ కలెక్టర్ కార్యాలయంలో అంబేద్కర్ జన్మదిన వేడుకలు.

**ఆదోని ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**



ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో భారత నిర్మాత, భారతరత్న డా" బి.ఆర్. అంబేద్కర్ 134 వ జన్మదిన వేడుకల సందర్భంగా డా" బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలవలవేసి ఘనంగా నివాళులర్పించిన ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ . ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి సబిహ్ పర్వీన్, ఆదోని తహశీల్దారు శివ రాముడు, ఉప తహశీల్దారు వాలిభాష, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, సీనియర్ సహాయకులు రామచంద్ర, ఖాసీం, డివిజనల్ ఘనంగాల అధికారి లక్ష్మోజి, కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి



**ప్యాపిలి ఏప్రిల్14ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని టిడిపి బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.నాగేశ్వరరావు యాదవ్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం, కుల నిర్మూలన కోసం అంబేద్కర్ కృషి చేశారని, భారతదేశ మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశారని పేర్కొన్నారు. దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను యువత నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్యాపిలి సిఐ వెంకట్రామిరెడ్డి, ఎస్ఐ మధు, ఇంచార్జ్ ఎండిఓ బాలకృష్ణ, శ్రీనివాసులు, ఖాజా పీర్, రామ్మోహన్, నాగేంద్ర, మధు, బాబాసాహెబ్, చెన్న య్యఎస్సీ నాయకులు ఆర్సి మద్దిలేటి, సిహెచ్ బాల రంగన్న, అచ్చన్న, వాకీబు, ఎంపీటీసీ రంగన్న, ఊటకొండ మనోహర్, శేఖర్, శంకర్, తిమ్మ నాగేంద్ర, మహేంద్ర, గిరి రామచంద్రుడు, ఓబులేసు మధు, వీరాంజనేయులు, సాలప్ప, తిమ్మప్ప, నాగార్జున, కంబగిరి, మోహన్, దస్తగిరి మరియు దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు...

# భారతదేశానికి దిక్సూచి అంబేద్కర్

:-టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి



**మంత్రాలయం,ఏప్రిల్ 14,ప్రభాతవార్త:**మన భారతదేశానికి దిక్సూచి లాంటివారు డా.బిఆర్ అంబేద్కర్ అని టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి అన్నారు.సోమవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో జైభీం ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతివేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళలర్పిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే మంచి రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించినట్లు తెలిపారు.అదేవిధంగా బడుగు,బలహీన వర్గాలు ఇప్పుడు మంచిస్థితిలో ఉన్నారంటే కేవలం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే అన్నారు.అలాగే వైసిపి నాయకులు భీంరెడ్డి,టిడిపి నాయకులు దివాకర్‌రెడ్డి తదితరులు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.తహశిల్దార్ కార్యాల యంలో ఆర్ఐ ఆదాము, పోలిస్ స్టేషన్‌లో సిఐ రామాంజులు,ఎస్ఐ శివాంజిల్, డిపిఓ భాస్కర్ తదితరులు కూడా అంబేద్కర్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముత్తురెడ్డి,పల్లెపాడు రామిరెడ్డి, జనసేన నాయకులు లక్ష్మణ్ణ జైభీం ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కెం జానయ్య,హనుమన్న, రత్నం,మల్లెల ఆల్‌ఫ్రెడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌షాక్‌తో వరిగడ్డి దగ్ధం

-రైతుకు రూ.లక్షనష్టం

**మంత్రాలయం,ఏప్రిల్ 14,ప్రభాతవార్త:**నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలిస్ స్టేషన్ పరిధిలోని సూగూరు గ్రామంలో ఆదివారం రాత్రి విద్యుత్‌షాక్‌తో వరిగడ్డి దగ్ధమయ్యింది.బాధిత రైతుకు సుమారు రూ.లక్ష ఆస్థినష్టం సంభవించింది.వివరాల మేరకు గ్రామానికి చెందిన దానయ్యతిక్కన్న అనేరైతు తమ పశువులకు పశుగ్రాసం నిమిత్తం కర్ణాటకలోని గిలేస్గూరు క్యాంపు గ్రామంలో రూ.లక్ష వరిగడ్డిని కొనుగోలు చేశాడు.ట్రాక్టర్‌లో వరిగడ్డిని గ్రామానికి తీసుకువస్తుండగా గ్రామంలోకి వెళ్ళే సమయంలో వరిగడ్డికి విద్యుత్‌వైర్లు తగిలాయి.విద్యుత్ నిప్పులు వరిగడ్డిపై పడడంతో ఒక్కసారిగా ట్రాక్టర్‌లో ఉన్న వరిగడ్డి మొత్తం కాలి బూడిదయ్యింది. గ్రామస్తులు అగ్నిమాపక సిబ్బందికి సమాచార ం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు.

# అంటరానితనంపై అలుపెరుగని సమరం అంబేద్కర్: సిఐ మంజునాథ్..

**-ఘనంగా బిఆర్.అంబేద్కర్ 134 జయంతి వేడుకలు..**
**కోసిగి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



దళితుల పట్ల నాడు ఉన్న వివక్షతను రూపుమాపేందుకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ తన జీవిత కాలం చేసిన పోరాటం మరువలేనిదని, ముఖ్యంగా అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలిచిపోయిందని కోసిగి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మంజునాథ్ అన్నారు..భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు..ముందుగా కోసిగిలోనికడ పాలెం వీధి నుండి భారీ ర్యాలీగా బయలు దేరి నడిమిపాలెం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఉత్సవ కమిటీ ముందుకుసాగింది.. అనంతరం అంబేద్కర్ విగ్రహ స్థూపం వద్ద పెద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేసి పూలమాలలతో నివాళ్లర్పించారు.. అలాగే జరుగుతున్న ర్యాలీ నేరుగాఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు చేరుకుంది.. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు కర్రెప్ప అధ్యక్షతన అంబేద్కర్ జయంతి ఉత్సవ సభను నిర్వహించారు..ఈ సభ కార్యక్రమంలో ముఖ్య అతిథులు సిఐ మంజునాథ్, ఎస్ఐ హనుమంతరెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్‌కుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు, గౌరవ సలహాదారులు, దళితులు, ఇతర గ్రామాల ప్రజలుతదితరులు పాల్గొన్నారు..

# అన్ని వర్గాలకు ఫలాలు అంధించిన మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్

-ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**నందికొట్కూరు,ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ ప్రకారం దేశంలో అన్ని వర్గాలకు ఫలాలు అందించిన మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్ అని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు, సోమవారం డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో స్తానిక ఫ్యారడైజ్ పంక్షన్ హాలులో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతు బడుగు బలహీన వర్గాలకు ఆయన ఆశాజ్యోతి అని ఆయన మేధా సంపత్తితో లిఖించిన రాజ్యాంగ ఎందరికో వెలుగునింపిందని, ఆయన కలలుగన్న రాజ్యాంగంలో మనందరం ఉన్నామని ఆయన రాసిన రాజ్యాంగ ద్వారానే నేను నేడు ఎమ్మెల్యే అయ్యాయని, అలాగే ఎంతో మంది ప్రజా ప్రతినిధులు, ఉన్నత స్థాయిలో ఉద్యోగాలలో కొనసాగుతున్నారని ఆయన తెలిపారు. నేడు యువత కూడా డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్లా రబ్బానీ, తహసిల్దార్ బి.శ్రీనువాసులు, మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి, రూరల్ సి.ఐ.సుబ్రమణ్యం, ఎం.పి.డి.ఓ.సుబ్రమణ్యంశర్మ, సిడిపిఓ కోటేశ్వరి, మండలాల తహసిల్దార్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, బీసి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ఉన్నత విద్యావంతులుగా రాణించాలి

- నందికొట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం



**పగిద్యాల, ఏప్రిల్ 14,ప్రభాతవార్త**
భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను అదర్శంగా తీసుకుని యువకులు ఉన్నత విద్యావంతులుగా రాణించాలనీ నందికొట్కూరు సిఐ టి.సుబ్రమణ్యం అన్నారు. పగిద్యాల మండలం లక్ష్మాపురంలో సోమవారం బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా స్థానిక సిఎస్ఐ గ్రామ సంఘ సభ్యులు, యూత్ ఆధ్వర్యంలో గ్రామంలో భాజీ భజంత్రీలతో పురవీధులలో భారీర్యాలీ నిర్వహించారు. స్థానిక బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి సిఐ టి.సుబ్రమణ్యం, రచయిత గుంపుల వెంకటేశ్వర్లు , మహబూబ్ భాష, సిఎస్ఐ గ్రామ సంఘ సభ్యులు, యూత్, బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలువేసి ఘనంగా నివాళ్ళుఅర్పించారు. అంబేద్కర్ ఈదేశానికి చేసిన సేవలను వారు కొనియాడు. అనంతరం సిఎస్ఐ చర్చివద్ద జిల్లా స్థాయి కబడీ పోటీలను సిఐ సుబ్రమణ్యం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ గ్రామ సంఘ సభ్యులు బిందెల రాజబాబు, నాగరాజు, జంబులయ్య, జైభీమ్ నాగన్న, చంద్రపాలు, పాలమర్రి శేషన్న, సునీల్, స్వాములు, రంగన్న యూత్ సభ్యులు, కబడీ క్రీడాకారులు గ్రామస్తులు ముఖయంగా మహిళలు ఎక్కవ సంఖ్యలో పాల్గొనడం విశేషం.

# రాజ్యాంగ రూపకల్పనలో డా.బిఆర్ అంబేద్కర్ కీలకపాత్ర పోషించారు

**- రాజ్యాంగంపై ప్రతిఒక్కరు అవగాహన పెంచుకోవాలి : ఎంపీ బస్తిపాటి**
**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**



రాజ్యాగం గురించిప్రతి ఒక్కరు తెలుసుకొని అవగాహన పెంచుకోవాలని కర్నూలు ఎంపీ బసి ్తపాటి నాగరాజు అన్నారు. అంబేద్కర్‌జయంతిని పురస్కరించుకొని నగరంలోని టౌన్ మోడల్ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన అవిష్కరించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాగం రూపకల్పనలో కీలకపాత్ర పోషించడంతో పాటు దళితుల హక్కుల కోసం పోరాడారన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాగం పట్ల నేడు బడుగు, బలహీనవర్గాల వారు అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ వారోత్సవాల పేరిట అందరికి రాజ్యాంగంపై అవగాహన కల్పిస్తుందన్న ఎంపీ రాజ్యాంగంలో కల్పించిన హక్కులను ప్రతిఒక్కరు ఉపయోగించుకోవాలని సూచించారు. అంతకుముందు కలెక్టర్ కార్యాలయం పక్కనున్న బీసీ,ఎస్సీ బాలికల వసతి గృహంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ బసి ్తపాటి కేక్ కట్‌చేసి విద్యార్థులకు తినిపించారు. అనంతరం వసతి గృహాన్ని పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# పండుగలాగ డాక్టర్.బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఆత్మకూరు,ఏప్రిల్14,ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేదావి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం ఆత్మకూరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో పండుగలాగ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మాలమహానాడు రాష్ట్ర నాయకుడు మురహరి మల్లయ్య, డివిజన్ అధ్యక్షులు పెరుమాల చింతలయ్య, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సగినెల రవికుమార్, మండల అధ్యక్షుడు సుధాకర్, మండల ఉపాధ్యాక్షులు కిష్టపర్, కార్యదర్శి రాఘవేంద్ర, ఎమార్పీఎస్ జాతీయ నాయకులు చిలుక రాబిన్‌సన్‌రాజు, జిల్లా నాయకులు బాషపోగు దరగయ్య, ఎమార్పీఎస్ సీనియర్ నాయకులు బుజ్జి, మండల అధ్యక్షులు వనమాల పుల్లయ్య, బాలరాజు, వెంకటరమణలు కలసి అంబేద్కర్ ఉత్సవాలను పెద్దఎత్తున్న నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్, అర్బన్ సిఐ రాము, ప్రభుత్వ వైద్యశాల సూపరిడెంట్ డాక్టర్ రాయుడు, సెరికల్చర్ సీనియర్ అధికారి దళితజాతి ముద్దుబిడ్డ డాక్టర్ వెంకటస్వామి నాయక్, అనంతపురం జిల్లా ఎస్‌కే యూనివర్సిటి ప్రొపిసర్ పి.సుదర్శనం, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు సీనియర్ ఉపాధ్యాయులు జవహార్ నాయక్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తిరుపమయ్య, జనసేన యూత్ నాయకులు మురహరి అరుణ్‌కుమార్ లు హజరైయారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళ్లలు అర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మెప్మా టిఎంసీ వెంకటేశ్వర్లు, ఇంజనీరింగ్ అమిటినిటిస్ ఓబులేసు, మెప్మా నాయకురాలు ఉమాదేవి, సరోజ, అంగన్‌వాడి కార్యకర్తలు, గ్రామీణ ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా భోగేశ్వరుడిని దర్శించుకున్న నంద్యాల జిల్లా కలెక్టర్

**- ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి**



**గడివేముల, ఏప్రిల్14, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపంలో గల శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయంలో దుర్గా సమేత భోగేశ్వరుడిని సోమవారంనాడు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎల్.రామానుజన్, ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్ శర్మలు జిల్లా కలెక్టర్‌కు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దుర్గా సమేత భోగేశ్వరస్వామికి అభిషేకం, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే జిల్లా కలెక్టర్‌ను శాలువాతో సన్మానించి దుర్గా భోగేశ్వర స్వామివారి ఆలయ మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రమణ, భక్తులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తా

**- శిరువెళ్ల సిఐ దస్తగిరిబాబు**
**నంద్యాల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త ప్రతినిధి**



శిరువెళ్ల సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక దృష్టిసారిస్తానని నూతన సిఐ దస్తగిరిబాబు అన్నారు. ఆయన సోమవారం శిరువెళ్ల నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సర్కిల్‌లో అసాంఘిక శక్తుల ఆట కట్టిస్తానన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు ఎవరు ప్రయత్నించినా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సర్కిల్ పరిధిలో పోలీసుశాఖకు సంబంధించి ఏ సమస్య ఉన్నా ప్రజలు నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. ప్రజలు పోలీసుశాఖకు సహకరించి అదే సహకారాన్ని మా నుంచి పొందాలని సిఐ కోరారు.

# శ్రీరంగనాధుని సన్నిధిలో డాక్టర్ ధార సుధీర్



**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**
తర్తూరు శ్రీ రంగనాధ స్వామి సన్నిధిలో వైకాపా నందికొట్కూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ డాక్టర్ సుధీర్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆయన గనపతి పూజ నిర్వహించిన అనంతరం శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీ లక్ష్మీరంగనాథ స్వామికి,అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం డాక్టర్ ధార సుధీర్‌కు ఆలయ ఈఓ సాయికుమార్ యాదవ్ శాలువతో సన్మానించిన అనంతరం శ్రీ స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పోచా జగధీశ్వరరెడ్డి, మండల కన్వీనర్ తోకల క ృష్ణారెడ్డి, వైకాపా నాయకులు తిరుమలేశ్వరరెడ్డి, రాధాక ృష్ణారెడ్డి, నరేష్, తరుణ్‌కుమార్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, పోతుల మహేశ్వరరెడ్డి, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం



**వెలుగోడు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలకు అందించే సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి రెండు ఏకతాటిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే సాధ్యమని శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అనా న్నరు. సోమవారం మండలంలోని మాదవరం గ్రామం వెలుగోడు పట్టణంలో ఎన్ఆర్‌జిఎస్ నిధుల కింద రూ.107.60 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభిచారు. ఈసందర్భంగా బుడ్డా రాకతో కార్యకర్తలు భారీ బానసంచా కాల్చి మహిళలు పూలమాలలు చల్లి ఘనస్వాగతం పలికారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమానికి అభివృద్ధికి రెండు ఏకతాటిలో అందించడమే తేదేపా ధ్యేయమన్నారు. వేసవికాలంలో ఎక్కడా కూడ తాగునీటి సమస్య లేకుండా పర ్యవేక్షించాలన్నారు. అలాగే ప్రజలు తాగునీటి సమస్య ఉందంటే వెంటనే అధికారులు స్పందించాలన్నారు. అంతకు ముందు ఆయన అంబేద్కర్ జయంతిని పురష్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అరి ్పంచారు. అయా కార్యక్రమాల్లో ఎంపీడిఓ మధుసూధన్‌రెడ్డి, పిఆర్ ఏఈ శ్రీనివాసులు, తేదేపా నాయకులు మండల అధ్యక్షులు అన్నారపు శేషిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఖలీల్, మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, మైనార్టీ నాయకులు డాక్టర్ జాకీర్ ఉశేన్, మోమిన్ రసూల్, సయ్యద్, ఇంతియాజ్, అమీర్ హంజా తదితరులు పాల్గొన్నారు.